వ్యాకరణ చంద్రిక

ఏడవ తరగతి

(కొత్త ఎనిమిదవ తరగతి)

గ్రంథకర్తలు

విద్వాన్ శ్రీ బుర్రా వేంకటప్పయ్య, B O L

విద్వాన్ శ్రీ దేవరకొండ చిన్నికృష్ణ శర్మ

పరిష్కర్త

శిరోమణి శ్రీ సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి P O L

పద్మాసాదిశ్రీపాధ్యాయులు

మహబూబ్ కాలేజి హైస్కూల్ సికింద్రాబాదు

పూర్ణ చంద్ర బుక్ డి

బుక్ సెల్లర్స్ & పబ్లిషర్స్

మలకపేట హైదరాబాదు

పబ్లిషర్స్

వేంకట్రామ అండ్ కో.,

సికింద్రాబాదు - వరంగల్

1958

కాపీరైటు రిజిష్టర్డు] [వెల 53 నయా

L 8192
తెలుగు

శ్రీ సీతారామాంజనేయ ప్రెస్ ఏలూరు

72239

ప్రవేశిక

ఈ వ్యాకరణములు హైదరాబాదు స్టేటు విద్యాశాఖవారి వ్యాకరణ ప్రణాళిక Sy abus ననుసరించి కలసినమార్పులం చేయించి ప్రకటించితిమి

ఇంగు సూత్రములనుచెప్పి సూత్రార్థములను వివరించుట యను పద్ధతికి స్వస్తిచెప్పి యుదాహరణముల మూలమునసే సూత్రార్థములు బాలురకు గోచరించునట్లును వారినుండియే సూత్ర ములు రాబట్టుటకును దగిన ప్రణాళిక గ్రహింప బడినది దీనివలన వ్యాకరణ పాఠమన్న నిరుత్సాహులై పెడమొగములు పెట్టు విద్యార్థులు తమకు దామే సూత్రనిర్మాణములనుచున్నారమను నూత నోత్సాహముతో భాషాసంప్రదాయ పరిశీలనకు గడంగి రచనా కౌశలము గడింప గలుగుదురని మా విశ్వాసము

— ప్రకాశకులు

విషయసూచిక

	విషయము	పుట
1	అచ్చులు - హల్లులు	1
2	శుద్ధయూత్తరములు	5
3	ఆంశ్లిష్టములు - శకటరేఫము	8
4	పదభేదములు	2
5	సామాన్య సంశ్లిష్ట వాక్యములు	20
6	మహావాక్యము	24
7	లింగవిధక్తులు	27
8	ద్వోపవిధక్తిక ప్రత్యయములు	33
9	సముచ్చయములు	4
10	క్రియలు - పింహావలోకనము	44
11	కళా గ్రుతప్రకృతి ముఖం	57
12	సంధి	61
13	విరామచిహ్నములు	79
14	శ్లిష్టలక్షణము - నామవాచకము	87
15	శ్లిష్టలక్షణము - సర్వనామములు	90
16	వ్యాసరచనాంశములు - పరిచ్ఛేదము	92
17	వ్యాసము	97

వ్యాకరణచంద్రిక

విడవతరగతి

(కొత్తనిమిదవతరగతి)

1 అచ్చులు — హల్లులు

ఆంధ్రభాషలోఁగల వర్ణసమామ్నాయమున నక్షరము లెన్ని? వానిలోఁగల విభాగము లెట్టివి?

ఆంధ్రవర్ణసమామ్నాయమునందలి యక్షరములు 56 ఇవి (1) అచ్చులు (2) హల్లులు (3) ఉభయాక్షరములు అని మూఁడు విభాగములు చేయఁబడినవి

అచ్చు లెన్ని? అవి యేవి?

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అను పదునాఱును అచ్చులు

అచ్చులకుఁగల ప్రత్యేకలక్షణ మేమి?

అచ్చులు స్వయముగాఁ బలుకుఁబడి గలవి ఇవి యితరాక్షసహాయము లేకయే పలుకఁబడును

అచ్చులకుఁగల పర్యాయపదములు పేర్కొనుము

స్వరములు ప్రాణములు నని యచ్చులకుఁ బర్యాయ పదములు

అ — ఆ

ఈ రెంటికిని పలుకు బడిలోగల భేద మేమి ?

అ కుఱుచగాఁ బలుకఁబడుచున్నది

ఆ దీర్ఘముగాఁ బలుకఁబడుచున్నది.

అచ్చులు పదునాఱింటిలో నిట్టి దీర్ఘముగాఁ బలుకఁ బడువానిని గుర్తింపుము

ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ ఔ అను తొమ్మిది దీర్ఘాచ్చులు

మఱి హ్రస్వాచ్చు లేవి ?

అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ అను ఏడును హ్రస్వాచ్చులు

హల్లు లేవి ? అవి యెన్ని ?

క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ వ శ ష స హ అను ముప్పదియేడును హల్లులు

హల్లులకు బర్యాయపదములను బేర్కొనుము

హల్లులకు వ్యంజనములు ప్రాణులు అని పర్యాయ పదములు

ప్రాణులనగా నర్థమేమి?

ప్రాణముగలవి ప్రాణులు

ప్రాణ మని దేనికి బర్యాయపదము?

అచ్చునకుఁ బ్రాణ మని పర్యాయపదము

హల్లునకుఁ బ్రాణి యని పర్యాయపద మేర్పడెనో తెల్పుము?

ప్రాణ మన నచ్చు గనుకను నచ్చుతోఁ గలసి పలుక బడును గనుకను హల్లునకుఁ బ్రాణియని పేరువచ్చెను

క కా కి కీ కు కూ కృ కౄ క్ క కె కే కై, కొ కో కౌ అను పై యక్షరములలో నేయే యచ్చులు హల్లులు గలసియున్న వో వివరింపుము.

క్+అ=క క+ఆ=కా క్+ఇ=కి క్+ఈ=కీ
క్+ఋు=కృ క్+ఋూ=కౄ క్+ఌ=క్ఌ క్+ఌూ=క్ఌూ
క్+ఎ=కె క్+ఏ=కే క్+ఐ=కై క్+ఒ=కొ
క్+ఓ=కో క్+ఔ=కౌ

ఇందలి ప్రతి హల్లునకుకొక యచ్చు చేరియున్నది అచ్చు చేరని హల్లుక్ - ఇల్లు మాత్రమే పలుకఁబడును

రెండచ్చులు గలసిన యక్షరముఁ జెప్ప గలవా?

అచ్చుపై నచ్చుగల యక్షరము లేనేలేదు

ప్రశ్నలు

1 ఆంధ్రభాషలో గల అన్ని సమాన్నాయమున నున్న యక్షరము లెన్ని?
2 అచ్చులకు ప్రాణులను పేరేల వచ్చెను?
3 ప్రాణులనఁ నేమి? అవి యల్లేల పీఁడఁ బడుచున్నవి?
4 అచ్చులు పుటకు బడినిబట్టి ఏయేరీతుల విభజింప బడెను?

అభ్యాసము

ఈక్రింది వాక్యములలోని హ్రస్వ దీర్ఘాక్షరములను విడదీయుము

1 దశరథుడయోధ్యకు రాజు
2 ఆయనకు కౌసల్య కైక సుమిత్ర యని ముగ్గురు భార్యలు
3 కౌసల్య కొడుకు రాముడు
4 రాముడు శివచాపము విఱిచి సీతను వెండ్లాడెను
5 రామకథకు రామాయణ మని పేరు

2. ఉభయాక్షరములు

గంట వంట వంక వంగ సంజ బండి వండ ముంపు నంబి వంత

పై ప్రతి పదమునందును సాధారణముగా గల యచ్చు రము గుర్తింపుము

ప్రతి పదమునందును (ం) బిందువు ఉన్నది

ఈ బిందువునకుఁ బూర్వమున గు ్యచ్చురమును తరువాతఁగ యచ్చురమును గమనించును

గ్ + అ + ం + ట్ + అ వ్ + అ + ం + ట్ + అ వ్ + అ + ం + క్ + అ = ఇట్లు ప్రతిబిందువునకును బూర్వ మున నచ్చును బరమున హల్లును నున్నవి

దీనిచే నీవు గ్రహించిన దేమి ?

బిందువునకుఁ బూర్వమం దచ్చును బరమందు హల్లును వచ్చును.

ఈ క్రింది పదములందలి యుభయాక్షరము లెట్లు ప యోగింపఁబడుచున్నవో చూడుము.

దుఃఖము సరఃప్రాంతము ఉషఃకాలము

వాఁక మూఁగ వ్రాఁత కోఁత

బిందువువలెనే యిందలి విసర్గము (ః) అర్ధబిందువు (ఁ) లకు బూర్వమున నచ్చును బరమున హల్లును వచ్చు చున్నవి

ఈ క్రింది పదమూ జూడుము.

తేజఃవిష్ణుఃగౌఃఆఁ

ఇందలి యుభయాక్షరముల తరువాత వచ్చిన హల్లులను బేర్కొనుము

ఎవ్వియును లేవు.

దీనిచేఁ బై సిద్ధాంతమునకు వచ్చిన హాని యెట్టిది ?

కేవల సంస్కృత పదములలో విసర్గము తరువాత హల్లురాని పదము లుండును. తెలుఁగులో ఆఁ యను నాశ్చర్యార్థకమునహల్లు నైనుక లేని యుభయాక్షరము గన్పించు చున్నది.

దేశం కలం పుస్తకం

పై పదములు నీకు వచ్చిన వ్యాకరణమునుబట్టి సాధు వులగునో కావో వివరించుము.

ఇవి యసాధువులు బిందువు చివరఁగల పదములు తెలుఁగున లేవు.

అ—ఆఁ

ఈ రెంటి యుచ్చారణ భేదము తెలుపుము.

రెండవ యక్షర మనునాసికధ్వని (ముక్కు-తోఁ బలుకు ధ్వని) కలదై యున్నది.

దీనికిఁ గారణ మేమి?

అఱసున్న చేయుండుటయే

అఱసున్న యనునాసికస్వరమని తెలియుచున్నదికదా ఉభయాక్షరములకు విడిగాఁ బలుకు బడియున్నదా? వీనికి నచ్చులు తనుక నున్నపుడే పలుక బడియున్నది అచ్చులు వీనిపై వచ్చి చేరునా?

చేరవు గనుకనే యివి హల్లు లనఁబడలేదు అచ్చుల వలె విడిగా బలుకుఁబడి లేనందున అచ్చు లనఁబడుట లేదు అచ్చుపై నచ్చు రానట్లే నుభయాక్షరముపై నుభయాక్షరము రాదు.

హల్లుపై హల్లు వచ్చునా?

క్త చ్ఛ శ్వ ఇట్లు హల్లుపై హల్లు వచ్చును

ప్రశ్నలు

1 ఉభయాక్షరము అనఁ జేమి? వాని కా పేరేల వచ్చెను?
2 పొంకము—ఇవి సాధువులా? అసాధువులా ఎట్లు?
3 ఉభయాక్షరములకు నచ్చులకు గల పోలిక యేమి?
4 హల్లులకు నుభయాక్షరములకు సమానధర్మమేది?

3. అంతస్థములు–శకటరేఫము

పరుషములని వేనికిఁ బేరు ?

వర్గాద్యక్షరములకుఁ బరుషము లనిపేరు

వర్గము లెవ్వి ? ఆద్యక్షరము లేవి ?

క వర్గము చ వర్గము ట వర్గము త వర్గము ప వర్గము నని వర్గములైదు క చ ట త ప లు — పరుషములు

ప్రతివర్గములో నేయే యక్షరములుండునో తెలుపుము

క ఖ గ ఘ ఙ	5 అక్షరములు క వర్గము.
చ ఛ జ ఝ ఞ	5 అక్షరములు చ వర్గము.
ట ఠ డ ఢ ణ	5 అక్షరములు ట వర్గము.
త థ ద ధ న	5 అక్షరములు త వర్గము.
ప ఫ బ భ మ	5 అక్షరములు ప వర్గము.

వర్గాక్షరములు 27 అక్షరములు

వీనిని అంగిలియొక్కయుఁ బెదవుల యొక్కయు సహాయము లేకుండఁ బలుకఁగలవా ?

అట్టి స్పర్శలేకుండఁ బలుకఁబడవు గనుకనే వీనికి స్పర్శములని పేరు

క — గ
చ చ̄ — జ జ̄
ట — డ
త — ద
ప — బ

ఇందలి మొదటి వరుసలోని యక్షరములకు రెండవ వరుసలోని యక్షరములకు నుచ్చారణమున గల భేదమేమి?

క గ చ చ̄ ట త ప లు పరుషముగను

గ జ జ̄ డ ద బ లు సరళముగను నుచ్చరింప బడుచున్నవి

క చ చ̄ ట త ప—పరుషములు

గ జ జ̄ డ ద బ—సరళములు

ఙ ఞ ణ న మ— వీనిని నాసికాసంబంధస్వరము లేక పలుకుము.

వీనిస్వరము నాసిక ననుసరించియే యుండును

ఙ, ఞ ణ న మ — అనునాసికము లన బడును.

న కారమున కింకొక పేరేమి?

న కారమునకు ద్రుత మని పేరు

స్పర్శము లుచ్చరించునంత వడిగా య ర ల వ లను బలుకఁగలవా ?

య ర ల వ లుచ్చరించినపుడు లోపలిగాలి బయటికి వచ్చు నగత్యమున్నది

కావుననే వీనికి అంతస్థములని పేరు

య ర ల న —అంతస్థములు

శ ష స హ లకు య ర ల వ లకుఁ గల పలుకుఁ బడి తేడా యెట్టిది ?

వానికంటె నివి బెట్టగాఁ బలుకఁబడుచున్నవి

వీనికి నూష్మము లని పేరు

శ ష, స హ—ఊష్మములు

క్ష యను నక్షరములోని హల్లును, నచ్చును విభజించి తెలుపుము.

క్ + ష్ + అ = క్ష

కొందఱు దీనిని వర్ణసమామ్నాయములోఁ జేర్చినారు అట్లు చేర్చరాదు. ఇది క ఖ ల వంటి ప్రత్యేకాక్షరముగాదు క్ + ష్ ల సంయోగము.

అర—అఱ

ఈ రెండు పదములందలి రెండక్షరము లొక్కరీతి నున్నవా ?

రూపమున మాత్రమే భేదము ఉచ్చారణ మొక రీతిగానే యున్నది

ఈ రూపభేద మేల వచ్చెను ?

ల—ళ లలోఁ గల యుచ్చారణ భేదమెట్టిదో ర-ఱ లకుఁగల యుచ్చారణ భేదమును అటువంటిదే

ల ర లఘువులు

ళ ఱ అలఘువులు

అలఘురేఫము (ఱ) నకు శకటరేఫము (బండి ర) అను పేరును గలదు

ప్ర శ్న లు

1 స్పర్శము అన వేమి ? అవి యెన్నిం పిలువ బడును ?

2 పరమ పరళ భేద మేలవచ్చెను ? ఆ భేదము వేనిఁ గలదు ?

3 ఙ ఞ ణ న మ లకు గల సంజ్ఞ యేమి ?

4. పదభేదములు

తత్సమములు

ఋతువు కష్టము దుఃఖము ముష్క ఝరము

్ష

పై పదములం దచ్చతెలుగున లేని యక్షరము లేవో తెలుపుము

ఋ ష ఖ ఘ ఝ

ఇవి యే భాషనుండి గ్రహింపఁ బడినవి ?

సంస్కృతమునుండి గ్రహింప బడినవి

కాఁబట్టి యీపదము లచ్చతెలుగులోనివి కావు

ఇవి సంస్కృతమునుండి గ్రహింపఁబడి తెలుగునఁ బ్రయోగింపఁబడు చున్నవి

ఈ క్రింది పదము సంస్కృతరూపము — ఆంధ్ర రూపము గమనించుము

సం	ఆం
రామః	రాముఁడు
పుస్తకమ్	పుస్తకము
వస్తుః	వస్తువు
రామాః	రాములు

ఇవి ఆంధ్రవిభక్తి ప్రత్యయములైన డు ము వు లు మాత్రము చేర్పఁబడి కొలది మార్పునుజెంది సంస్కృత సమాసములై తెలుఁగున వాడఁబడుచున్నవి

వీనికె తత్సమము లని పేరు

సంస్కృతశబ్దములు తెలుఁగు విభక్తి ప్రత్యయములు మాత్రము చేర్పఁబడి ప్రయోగింపఁబడునవి తత్సమములు విభక్తి ప్రత్యయములు చేర్చినపు డీ శబ్దములు పొందిన కొలఁది మార్పులు చూడుము

రామఃరామ + డు = రాముఁడు

సీతాసీత

రామః అను పదముచివర విసర్గము సంస్కృత ప్రథమావిభక్తి ప్రత్యయము ఆ ప్రత్యయము తొలఁగింపఁగా రామయను అకారాంత శబ్దమైనది

ఈ రామ యను పదమునకుఁ దెలుఁగుప్రత్యయము డు చేర్చఁగా రామ + డు = రాముఁడు అయినది

ఇందు నీవు గమనించినదేమి ?

డు ప్రత్యయము చేరునపుడు రామ యను శబ్దము రాము అని యైనది

ఆ డు ప్రత్యయమునకుఁ బూర్వము బిందువు వచ్చెను.

రామ + డు రాముఁడు రాముండు

ఈ అఱసున్న వైకల్పికముగాఁ నిండుసున్నగా నైనది అకారాంతమై సంస్కృతమై మహాద్వాచకమైన శబ్దమునకు డు ప్రత్యయము చేరునపు డది ఉకారాంతము లగును. దానికి ముందు డు వచ్చి చేరును అట

వచ్చిన డు ప్రత్యయమువెనుక అఆసున్నయు వచ్చును. ఇది వైకల్పికముగా నిండుసున్న యగును

సీత ఇది తత్సమశబ్దము హ్రస్వాంతమైనది

దీర్ఘాంతముయిన సంస్కృతశబ్దములు తత్సమము లగుఛో హ్రస్వాంతము లగును.

గౌరీ - గౌరి

లక్ష్మీ - లక్ష్మి

భారతీ - భారతి

సీతా - సీత

ఈ క్రింది వాక్యములయందలి తత్సమపదములు గుర్తింపుము

(1) విష్ణువు వైకుంఠమున నుండును.

(2) గౌరీనాథుఁడు శివుఁడు

(3) హిమవన్మహీధరము మనభూమికి ఉత్తరదిశ నున్నది.

(4) శశిశేఖరుఁడు ఘోరవిషము కంఠమున నిలిపెను.

(5) నీలకంఠుఁడు భక్తప్రియుఁడు

తద్భవములు - దేశ్యములు

ఈ క్రింది పదములను బోలిన పదములు చెప్పఁగలవాఁ

అగ్గి సిరి చందమఁడు

అగ్ని-శ్రీ-చంద్రుఁడు

ఇవి దేశ్యములా? తత్సమములా?

అగ్ని శ్రీ చంద్రుడను పదములు తత్సమములు

తత్సమములన నేమి?

సంస్కృత శబ్దములు – వీనికి తెలుఁగు ప్రత్యయములు మాత్రము చేర్పఁబడి యుండును

సంస్కృతము	తిన్నగుము	సంస్కృతము	తద్భవము
అగ్నిః	– అగ్ని	అగ్ని	– అగ్గి
శ్రీః	– సిరి	శ్రీః	– సిరి
చంద్రః	– చంద్రుడు	చంద్రః	– చందురుఁడు

ఇందలి తత్సమ తద్భవ పదములకు భేద మేమి?

తత్సమ పదములకన్నఁ తద్భవపదములు మాఱ్పులు విశేషించి పొందియున్నవి

ఈ మాఱ్పు లెట్టివి?

అగ్ని యను పదమునందలి న కారము పోయి గ కారము వచ్చి అగ్గి యైనది ఒక యక్షరమును ద్రోసి వుచ్చి దాని స్థానమున వేఱొక యక్షరము గ వచ్చినది

దీనికి వర్ణాదేశమని పేరు అనఁగా నొక వర్ణము లోపించి దాని స్థానమున మఱొక వర్ణము వచ్చుట

రథము అరదము అయినది

థ స్థానమునందు ద ఆదేశము.

ముందు అ ఆగమముగా వచ్చినది

దీనిని వర్ణాగమ మందురు అనఁగా సంస్కృత శబ్దములో లేని వర్ణ మొకటి ఆంధ్రమున క్రొత్తగా వచ్చుట

అగ్గి అను పదములో వలెనే అరదము అను పదము నందును వర్ణాదేశముఁ గలదు మఱియు వర్ణాగమముకూ డ గలదు. కావున నిది వర్ణాగమముసకు ఉదాహరణముగా నీయఁ బడినది

ఈ క్రింది శబ్దరూపమును గమనించుము

తామసమ్ – తామర ఇందుఁ జివరివర్ణము లోపించి నది అన గా వర్ణలోపము జరిగినది.

శుచిః – చిచ్చు

ఇందు సంస్కృతపదము (శుచి) నందలి రెండవ వర్ణమైన చి వర్ణము చిచ్చు అనుదానిలో మొదటి వర్ణ ముగా మాఱినది ఇది వర్ణ వ్యత్యయము. అనగా అక్షర ముల మార్పు

కాబట్టి సంస్కృత శబ్దములు వర్ణాదేశ వర్ణాగమ వర్ణలోప వర్ణవ్యత్యయములను బొంది తెలుగున వాడఁబడును

సంస్కృత శబ్దములనుండి పుట్టిన వీనిని సంస్కృత భవములు లేక తద్భవము లని చెప్పుదుము.

ఈ క్రింది శబ్దములలో సంస్కృతసమ తద్భవ రూపమును దెలుపుము

అమ్మదొమ్మా గొట్టెపిల్ల యనుకొని కొదమసింగమును దాకితినే కానిమ్ము తోట దలనిడి తోకవిపో యనకు వెనుదీయనేల? పైని దైవ మున్నాఁడు ఆఁ ఆఁ బడుగ కవి ఆస్థానమని యైనఁ జూడక యంత మాటయే పిల్ల కాకి కెమి తెలియునురా యుూడేలుదెబ్బ అని దుడుకు తనము ఇప్పిగో యిప్పుడే పదలించెద కొంచె మాగుడు వృద్ధులు గుణసమృద్ధులు వాత్సల్యబద్ధులై మా నేర్చిన విద్యలఁ బరీక్షించి ప్రభువునకు నివేదింపుఁడు సిద్ధముగా నున్నారము.

పాలు పెరుఁగు కూర కాచు

పై పదములు తత్సమములా? తద్భవములా?

అవి రెండును కావు ఇవి దేశ్యపదములు

తెలుఁగుదేశమున సహజముగాఁ బుట్టిన పదములకు దేశ్యము లని పేరు

తద్భవ దేశ్య పదములకు అచ్చతెలుగు పదముని పేరు

ఈ క్రింది శబ్దములను గమనించుము

(1) సినిమా చాల వినోదకరమైన కళ

(2) తహస్సీల్దారు తాలూకాకు అధికారి

(3) షర్టా రోడ్డున కిరుప్రక్కలను జెల్లను నాటించెను

(4) రైలుదారి వేయునపు డి పట్టాలతో మనదేశము నింగ్లీషువారు కట్టివేయుచున్నారని కొందఱు అనుకొనిరి

పై వాక్యములందలి సినిమా తహస్సీల్దారు తాలూకా రోడ్డు రైలు అను పదములు తెలుఁగుదేశమున మొదటి నుండియు వ్యవహారమునఁ గలవగునా ?

ఇవి యన్యభాషలనుండి గ్రహింపఁబడినవి

తహస్సీల్దారు తాలూకా యను పదములు భారత కాలమునాఁటికి లేవు ఇవి యుర్దూనుండి గ్రహింపఁబడెను.

ఉర్దూ మనకు రాజభాషయైనప్పు డివి తెలుఁగునఁ బ్రయోగింపఁబడుచు వచ్చెను. సినిమా రోడ్డు రైలు అను నవి యింగ్లీషు రాజభాష యైనప్పటి నుండియుఁ దఱుచు వాడఁబడుచున్నవి

అన్యభాషాపదములను అన్యదేశ్యము లందురు దేశ్య మచ్చ తెనుఁగులోఁ జేరును అన్యదేశ్యము చేరదు

ప్రశ్నలు

1 లెలుగు భాషాపదము లెన్ని రీతులు ?

2 తత్సమశబ్దముల కా పేరేల వచ్చెను ?

3 ఈ క్రింది శబ్దముల తద్భవరూపములు గుర్తింపుము
జటా ఘంటా రాజ్యము భీతి అళ దిళ

4 దేశ్యదేశ్యశబ్ద నిర్వచనము లిమ్ము

అభ్యాసము

ఈ క్రింద నీయఁబడిన పదములను తత్సమాది విభేద రీతుల విభజింపుము.

ఆది గాఢ నిషిధము లీమతీలభూమి నొక దండు సాగిపోయెను పదీనికటస్థవృక్షశాఖి తద్వేళాంధ్యమునకు దోడై కన్నుపాడుచున్నఁ గానరీకున్నది పురుషోత్తమప్రభుభటులు నిర్భయులై విశ్రాంతులైరి అలెక్జాండరు నేటికి గాదుగదా వ్యాఘ్రనాశకైన పదితాటి రాలేడని వారు విశ్వసించిరి మరాత్తుగా నొక సైన్యఘోష వినఁబడెను నిదుర చెదరియు కెదరని కండ్లతో బురుషోత్తముని బలగము చూచెన శత్రువులు విచ్ఛిత్తులతోఁ జెదరుచుండిరి అందు శత్రు మిత్ర భేద మెఱుంగక భారతీయులు తటపటాయించిరి నిర్దోష నొక్కనినైన వధించుట ఘోరపాతకమని వారి విశ్వాసము ఇంకేమున్నది ? లెలుగు వచ్చు వంతలో హిందూస్థ్యా రుచి ఇంకెను అలెక్జాండరు గెలిచెను ఈ గెలుపు లోని విగూఢసత్యము చారిత్రిక కథల చెలుపు బడక పోయెను భారత జాతి శౌర్యముగాదు గాని పాపభీరువు

5 సామాన్య సంశ్లిష్ట వాక్యములు

(S mp e and Comp ex Sentences)

ఈ క్రింది వాక్యమును జదువుము

(1) చకోరములు వెన్నెలఁ ద్రాగునఁట

(2) దినరాజు గని గలువకన్నె మూతి ముడిచెను

పై వాక్యము లందలి కర్త కర్మ క్రియలను విభజించుము

కర్త	కర్మ	క్రియ
చకోరములు	వెన్నెలన్	త్రాగునఁట
కలువకన్నె	దినరాజున్	కని (అసమాపక క్రియ)
మూతి	ముడిచెను (సమాపక క్రియ)	

మొదటివాక్యమునఁ గర్త కర్మ క్రియ లొక్కొక్క పదమును మాత్రమే కలిగినున్నవి

రెండవ వాక్యమున కర్తృపద మొక్కటియు కర్మ పదంబులు రెండును క్రియలు అసమాపక మొకటియు సమాపక మొకటియు యున్నవి

అసమాపక క్రియను సమాపకముగఁ జేయుము

కలువకన్నె దినరాజుఁ గనెను

ఇది మొదటి వాక్యమువలె నొక్కొక్క కర్తను కర్మను, క్రియను కలిగియున్నది.

ఇక సమాపక క్రియ గల వాక్యము విభజింపుము

కర్త — కర్మ — క్రియ

కలువకన్నె మూతి ముడిచెను.

మొదటివాక్యమైన చకోరములు వెన్నెల గ్రాగునట అనుదానికని రెండవ వాక్యమునకును గలభేదము గమనింపుము

మొదటి దొకే వాక్యము.

రెండవది రెండువాక్యములు సంపుటి

ఈ రెండవ వాక్యములోని మొ వాక్యమున గల

కనెను అను సమాపక క్రియ కని యను నసమాపక క్రియగ మార్చ బడినది అప్పు డీ రెండునుగలసి యేకవాక్య మైనవి

ఇట్టిదానిని సంశ్లిష్టవాక్య మందురు సామాన్య వాక్యమున సమాపక క్రియ యొక్కటి మాత్రమే యుండును సంశ్లిష్ట వాక్యమున నెన్నైన సమాపక క్రియ లుండ వచ్చును సమాపక్రియ మాత్ర మొకటి యుండును ఒక్క కియతో నర్థము పూర్తియగునది సామాన్యవాక్యము Simple Sentence ఒక సమాపక క్రియయు నెన్నైన నసమాపక కియలునుగలిగినది సంశ్లిష్టవాక్యము (Comp ex Sentence)

ప్రశ్నలు

1 సామాన్య సంశ్లిష్ట వాక్యములకు గల భేదమేమి?

2 ఆసమాపక క్రియతో మాత్రమే యేర్పడిన వాక్యము నేమందురు?

అభ్యాసము - 1

ఈ క్రింద నీయబడిన వాక్యములలో సామాన్య సంశ్లిష్ట ములను విభజింపుము

1 ప్రైవేటు మిమ్మలను రక్షించుగాక

2 ఆతడు నా యూహ్యకు విశ్రాంతి నిచ్చెను

3 న్యాయశాస్త్రులు నేమి వ్రాయబడినది

4 నీవప్పు డొక యుపన్యాసకుడవగుదును

5 నీవు ప్రపంచవ్యవహారములలో మిక్కిలి మునిగియున్నావు

6 నా యదృష్టమంతయు సముద్రముపై నున్నది

7 వచ్చి మాతో విందుగా భాల్గొనుము

8 నేను నీతో వచ్చి యుదిరిని విక్రయించి లాభనష్టములలో నీతో భాల్గొందును

9 ఆతడు నాకొకపని చెక్కనేని నాకనియంతయుం దీర్చుకొందును

10 ఆతడు తన వాగ్దానము భంగపఱచిన నీవు శిక్షింపవచ్చును

అభ్యాసము - 2

క్రింద నీయఁబడిన బంటవాక్యములను సంశ్లిష్టములుగా మార్చుము.

1 ఈతనికి మే లొనర్తువా? అయినచో మఱియొక విధమఁ జేయుము

2 ఓ యురగరాజమా ఏల యూరక రోఁచుచున్నావు ఈ పాఱుఁ బోతువెఁట బరుగెత్తుచున్నా డవు?

3 ఇంచుకసేపు నిలువుము నీవార్త నాతోడ నెప్పుము

4 ఆనాఁడు బా మప్పుడు సంచిం బ్రవేశించెన లోపల నిమిడియుండెను

5 వృత్తాంతము వణిజునకు జేసెగ జేసెను అత డు సంచిమూతిని గట్టిగా దారముచే బిగించెను

6 ఆలిని బు తుని నంగడిఁ బెట్టితిని కాలకాలికి డను కష్టమున కమ్మితిని

7 కోరిన ధనమిందు కొనరయ్యమీరు

8 ధూర్తశేఖరుఁడప్పుడు విచారించెను పథ్రతికుని జూచెన

9 పెక్కుమాటలు గట్టిపెట్టుము సత్యంబు దక్కితి వనుము

10 తిరుగకుము ఈమాట తిరముగా నిలుపుము

6 మహావాక్యము Compound Sentence)

ఈ క్రింది వాక్యము చదువుము

నీవు యుద్ధమునకుఁ బో జనదు పోయినచో నొక రీతిగా రారాదు

ఇది సామాన్యమా ? సంశ్లిష్టమా ?

రెండు సమాపకక్రియలుండుటవ్ల్ల నిది సామాన్యము నుగాదు సంశ్లిష్టమును గాదు రెండు సామాన్య వాక్యములు గలిసి రెండు సమాపకక్రియలతో నేకవాక్యమైనవి ఇది మహావాక్యము

సంశ్లిష్ట వాక్యమునకు మహావాక్యమునకు గల భేద మేమి ?

సంశ్లిష్టమును నొక సమాపకక్రియయు కొన్ని అస మాపకక్రియలు నుండును అనగా అందు ఒక సమాపక వాక్యముఁడ S mp e Sentence తక్కినవి అసమాపక వాక్యములుగా నుండును మహావాక్యమున నొకటికంటె నెక్కువ సమాపక వాక్యము లుండును

ఒక వాక్యము సామాన్యమో సంశ్లిష్టమో మహా వాక్యమో తెలియుటెట్లు ?

వాక్యమందలి కర్తృ కర్మ క్రియా పదమును విభ జింపవలెను. క్రియాపదములందు ఒక్క సమాపకము మాత్రమే

కలది సామాన్యము ఒక సమాపకము కొన్ని అసమాపక క్రియలు గలది సంశ్లిష్టవాక్యము. రెండు సమాపక క్రియలపై నెన్ని అసమాపక క్రియలున్నను -అసలు లేకున్నను నది మహావాక్యము

ఈ క్రింది వాక్యమందలి వాక్యభేదము గమనించు విధానము పరిశీలింపుము

(1) వనమందున్న సర్వార్థసిద్ధి విషయక్తమైన రేగుఁ బండ్లనిచ్చెను

కర్త సర్వార్థసిద్ధి	కర్తృసహాయకము ఐ మంచున్న	క్రియ ఇచ్చెను	క్రియా సహాయకము —	కర్మ లేని పండ్లను	కర్మ సహాయకము విషయక్తమైన

ఇది సంశ్లిష్టము.

ఎందువలన ?

ఇచ్చెను అను నసమాపకక్రియ యొకటియేయున్నను నిందు మూడు వాక్యము లున్నవి

సర్వార్థసిద్ధి వనమం దుండెను

అత డు రేగుఁబండ్ల నిచ్చెను.

అవి విషయక్తమైనవి

ఈ మూడును గలసి యేకవాక్యమైనవి. కాని యా వాక్యమున నొకే సమాపక క్రియ యున్నది ఉన్న వినను రెండుసమాపక క్రియలు (నామాకాంక్షములు) వచ్చినవి

అయిన నివి సామాన్యాంశములు గనుక విశేషముల వంటి వనియు నిట్టివానింగూడిన వాక్యము సామాన్యమే యగు ననియుఁ గొందఱి మతము.

ఒక్క సామాన్యవాక్యమును ఒకటికాని యంతకెక్కువ కాని యసమాపకవాక్యములును కలది సంశ్లిష్టమని వారి సిద్ధాంతము.

ప్రశ్నలు

1 సంశ్లిష్టవాక్య నిర్ణయమునఁ గల మరిభేద మేమి?
2 ఎట్టిదానిని మహావాక్య మందురు?
3 రకమునకు మూఁ జేసి వాక్యములు నిర్మింపుము

అభ్యాసము

క్రింద నీయ బడిన వాక్యములలో సామాన్య సంశ్లిష్ట మహావాక్యములను గుర్తింపుము.

1 రాముఁడు విభీషణాదుల చేరణంబున సముద్రోపాసన తత్పరుఁ డై కడలితీరంబున దర్భలుపఱచి కాయిక వాచిక మానసిక నియమ పూర్వకంబుగా పాఁకయునిఁ బ్రార్థింపఁ బాఁగెను
2 ఆ కానుగాఁ దోచినది
3 ఈ ప్రాసముతోఁ జంపక మాలనుగూర్చి రాజసూయ కంధరా భరణముగా జేసి యానందింప జేయుఁడు
4 అబ్బా ఆసరస్వతి వీరి కళత్రమని యైనట్లున్నది
5 వీఁడు చేతికిఁ జిక్కినను విడిచినచో నన్ను నిర్లక్ష్యము చేయు నని యిల్లుడధికారియైనపు డెల్లరకును గీజే చేయును

7 లింగవిభక్తులు

సింహావలోకనము

ఈ క్రింది పదములకుఁ జేరు ప్రథమా ప్రత్యయము లను గమనించుము.

రాముడు గ్రంథము వస్తువు.

ఇందలి రాము శబ్దమునకు డు ప్రత్యయమును గ్రంథ శబ్దమునకు ము ప్రత్యయమును. వస్తు పదము నకు వు ప్రత్యయమును జేరినవి

అవి యేయే వాచకములో పరిశీలింపుము

రాము డు—మహద్వాచకము.

గ్రంథము వస్తువు—అమహద్వాచకములు

మహద్వాచక శబ్దమునకు జేరిన ప్రత్యయ మేది?

మహద్వాచక శబ్దమునకు డు ప్రత్యయము చేరినది అమహద్వాచకములకో!

అమహద్వాచకములకు ము వు ప్రత్యయములు చేరెను.

ఈ క్రింది శబ్దములకుఁ జేరు ప్రత్యయములను గమ నించుము

విష్ణువు (మహద్వాచకము)
వధువు (మహతీవాచకము)
మేరువు (అమహద్వాచకము)
అన్ని శబ్దములకును వు ప్రత్యయమే చేరినది

విష్ణు అను మహాద్వాచకమునకు డు ప్రత్యయము చేరవలసి యుండగా వు ప్రత్యయ మెట్లు వచ్చెను? అమహాద్వాచకమునకే వు ప్రత్యయము చేరు నన్నపుడు మహతీవాచకమైన వధువునం దేల వు ప్రత్యయము చేరెను

రామశబ్దము అకారాంతము

రామ + డు = రాముఁడు అయినది

విష్ణు వధు మేరు శబ్దములు ఉ కారాంతములు

అ కా రా ంత మహాద్వాచకములకు డు ప్రత్యయము నిత్యముగాఁ జేరును. అట్టివానికే డు మతంబులని పేరు

మహత్ — మహతీ — అమహాద్వాచకములైన ఉకారాంత శబ్దము లన్నిఁటికిని వు ప్రత్యయము చేరును. కావున విష్ణువు వధువు, మేరువు అనుచోట వు వర్ణకము వచ్చినది

గురువు—గురుఁడు

ఈ రెండు పదము లేకార్థ బోధకములు ఒకేలింగ మున నున్నవి అయినప్పుడు వానికి జేరు ప్రత్యయములలో భేద మేలవచ్చెను?

ఉకారాంత మహాద్వాచకములకు వు వైకల్పక ముగా నగును వు ప్రత్యయమునకు బదులు డు ప్రత్యయము రావచ్చును కావున గురువు — గురుఁడు అని యుండును.

ఈ క్రింది పదములకు జెరు ప్రత్యయములఁ బరిశీలించుము.

సీత రుక్మిణి కన్య పద్మిని

ఇవి సీతా రుక్మిణీ కన్యా పద్మినీ అని దీర్ఘాంతము లైన సంస్కృత పదములు తెలుగున హ్రస్వాంతము లయినవి ప్రథమైకవచన ప్రత్యయములు వీనికిఁ జేరనేలేదు

ఎద్దు బల్ల గోడ మేడ

వీనికి జేరిన ప్రథమైక వచన ప్రత్యయము లేవి ?

స్త్రీ వాచకమునకు వలెనే వీనికిఁ బ్రథమైకవచన ప్రత్యయములు చేరుట లేదు

వనము జలము

వనములు జలములు

మొదట వనము జలము అను శబ్దములకుఁ జేరిన ప్రత్యయ మేదియో చూడుము.

ఇది యమహాద్వాచ కార్థమగు ప్రథమైక వచన ప్రత్యయము

రెండవ వరుసకుఁ జేరిన ప్రత్యయమేది ?

బహువచనార్థక ప్రథమా లు ప్రత్యయము

ము ప్రత్యయము ప్రథమా — ఏకవచనమునందే కఱా రావలయును. వనములు అను బహువచనమునందు వనమును వనముతో వనముకొఱకు మొదలగు నితర విభక్తులందును, ఎట్లు వచ్చుచున్నది ?

అది ప్రథమావిభక్తి ము ప్రత్యయముగాదు

అమహద్వాచకములకు బహువచనార్థక లు ప్రత్యయము చేరునపుడును ఇతరములయిన విభక్తులయొక్క యేకవచన బహువచన ప్రత్యయములు చేరునపుడును ము వు అను ఆగమములు వచ్చును

వన + లు = వనములు (ము – ఆగమము)

జల + లు = జలములు (ము – ఆగమము)

వస్తు + లు = వస్తువులు (వు – ఆగమము)

తెలుఁగు పదముల లింగభేదము లే యే విధముల దెలిసికొనవచ్చును ?

పురుషుల పేళ్ళును వాని విశేషణములును మహద్వాచకములు స్త్రీల పేళ్ళును వాని విశేషణములును మహతీవాచకములు పశుపక్షి జడముల పేళ్ళును వాని విశేషణములును అమహద్వాచకములు

రంగఁడు అన్న తాత మొ మహద్వాచకములు

సీత వదిన అక్క మొ మహతీవాచకములు

లేడి ఱొక్క గేదె మొ (పశు) } అమహద్వాచకములు
పిచ్చుక కోకిల ఈఁగ మొ (పక్షి) }
చెట్టు ప్రాఁడు బల్ల మొ (జడ) }

బిడ్డ శిశువు పాప

ఇవి యే లింగమునకుఁ దెందును ?

బిడ్డ యున్నచో మగబిడ్డ కావచ్చును. లేక యాడు బిడ్డ కావచ్చును — ఉభయలింగములకుఁ జెందు నిట్టి పదములను ఉభయవాచక పదము లందురు

ఈ క్రింది మహద్వాచక శబ్దము కెర్పడు మహతీ వాచక శబ్దము లెట్లున్నవో చూడుము

వగలాఁడు—వగ లాడి

చెలికాఁడు—చెలికత్తె

కొన్ని పదములకు ఆఁడు కాఁడు ప్రత్యయములఁ జేర్చిన మహద్వాచకము లగును. ఆడి కత్తెలు చేర్చిన మహతీవాచకము లగును.

ఈ క్రింది పదములలో మహద్వాచకము లే మార్పు వలన మహతీవాచకము లగుచున్నవో చూడుము

దేవుఁడు—దేవి

బ్రాహ్మణు డు—బ్రాహ్మణి

రమణుఁడు—రమణి

సుగాత్రుఁడు—సుగాత్రి

రాక్షసుఁడు—రాక్షసి

కొన్ని మహద్వాచకములు తుదిని ఇ కారము చేరినచో మహతీవాచకములగును

ఈ క్రింది మహద్వాచక శబ్దము లీ మార్పులుపొంది మహతీ వాచకము లగుచున్నవో గమనింపుము

ఉపాధ్యాయుఁడు—ఉపాధ్యాయ

క్షత్రియుడు—క్షత్రియ

ధీరుఁడు—ధీర

ఈ మహద్వాచకములు అ కారాంతములై మహతీ వాచకము లగును

విద్యార్థి—విద్యార్థిని

గుణి—గుణిని

భాగ్యశాలి—భాగ్యశాలిని

యోగి—యోగిని

రాగి—రాగిణి

భోగి—భోగిని

ఇట్టి మహద్వాచకము చివర ని వర్ణము వచ్చి మహతీవాచకము లగును

అల్లుఁడు—కోడలు

కొడుకు—కూఁతురు

మగఁడు—ఆలు

పురుషుఁడు—స్త్రీ

జనకుఁడు—జనని

తండ్రి—తల్లి

ఇందిలి మహాద్వాచకము లెట్టి మార్పులను గొండి మహతీవాచకము లైనవో పరిశీలింపుము

ప్రత్యేక శబ్దభేదమేమన్న నిచ్చట నిట్టిమార్పు కలిగెనని చెప్పుటకే యవకాశము లేదు

కాబట్టి కొన్ని మహద్వాచకములు పదభేదమున మహతీవాచకము లగును. ఇట్టివి పరిచయైకవేద్యములు

ఆతడు శ్రీమంతుడు

ఆమె శ్రీమతి

ఆ దేశము శ్రీమంతము

పై వాక్యములలో విశేషణపదము విశేష్యపదమును బట్టి పొందిన మార్పులను గమనించుము.

విశేషణపదమైన శ్రీమత్ శబ్దము మహద్వాచకమున డు ప్రత్యయమును మహతీవాచకము ఇ ప్రత్యయమును అమహద్వాచకమున ము ప్రత్యయమును బొందినది

గుణవంతుడు – గుణవతి – గుణవంతము

బలవంతుఁడు – బలవతి – బలవంతము

ధీమంతుఁడు – ధీమతి – ధీమంతము

పేద – పేదరాలు

ధీరుఁడు – ధీరురాలు

పై రెండు మహతీవాచకములును మహద్వాచకము నుండి పొందిన మార్పులేవి?

మహద్వాచకమునకు ఆలు ప్రత్యయముచేరి గా మహతీవాచకమైనది

పేద + ఆలు = పేదరాలు కావలసియుండగా పేదరా లెట్లయినది ?

రుగాగమమొకటి యాలుశబ్దమునకు బూర్వమువచ్చి చేరుకొన్నది

పేదాదుల కాలు శబ్దము పరంబగునపుడు (ర్) నుగాగమంబగు

ధీర + ఆలు = ధీరురాలు

ధీరాదుల కాలు శబ్దము పరమగునపో రు గాగమము వచ్చును. పదాంత అ కారము ఉకారమగును

ప్ర శ్న లు

1 డు మంతంబు లన వేమి ?

2 వు ప్రత్యయము సాధారణముగా నెట్టి శబ్దములకు చేరును ?

3 శంభువు—శంభు డు

ఈ రెండు రూపములును సాధువు లగునా ? ఏ విధముగ ?

4 లెస్సన లింగమునే పేరుతో సూచింతురు ?

5 మహద్వాచక పదము లెన్నిరీతుల మార్పులన బొంది మహతీ వాచకము లగునన్నవి ?

6 వీని యితర వాచకము లిమ్ము

పుత్రుడ మిత్రుడు రాజా దేవీ యాజమానురాలు

8 ఔపవిభక్తిక ప్రత్యయములు

నీచున్ ముంచిన బాల ముంచిన భవానీ నీదె భారంబు

పై వాక్యమందలి నీటున్ అనున దే విభక్తి ?

సప్తమీ విభక్తి

దీని ప్రథమావిభక్తి రూపమేది ?

నీరు అనునది ప్రథమావిభక్తి రూపము ఇదే యచలు శబ్దము. ఈ నీరు అను శబ్దమునకు ద్వితీయాది విభక్తులు వచ్చునపుడు కలుగు మార్పులను గమనించుము

నీరు + ని = నీటిని

నీరు + చే = నీటిచే

నీరు + కొఱకు = నీటికొఱకు

నీరు + వలన = నీటివలన

నీరు + కి = నీటికి

నీరు + అందు = నీటియందు

నీరు అను పదముపందలి రు స్థానముస టి వచ్చి చేరినది.

ఇట్లే

కాలు + ని = కాలిని

కాలిచేత

కాలికొఱకు

కాలివలన

కాలికి

కాలియందు

ఇచ్చట ఇ కార మాదేశమైనది

గోయి గోతిని, గోతిచే గోతికై గోతినుండి గోతికి గోతియందు

ఇచ్చట తి వర్ణక మాదేశముగా వచ్చెను

కొన్ని శబ్దములకు ద్వితీయాది విభక్తులు పరముగు నపుడు ఆగమాదేశములుగా నైకల్పికముగా వచ్చి చేరు నట్టి ఇ టి తి వర్ణములకు ఔపవిభక్తిక ప్రత్యయము లని పేరు విభక్తి ప్రత్యయ సమీపమున వచ్చునవి గనుక నివి యౌపవిభక్తిక ప్రత్యయము లన బడును

నీళ్ళను - నీళ్ళచే నీళ్ళకొఱకు నీళ్ళయందు

ఇచ్చట టి వర్ణక మేలరాలేదు?

బహువచనమున నౌపవిభక్తికము నియమములేదు

సాధారణముగా ఔపవిభక్తిక ప్రత్యయములు ఏక వచనమున మాత్రమే వచ్చును

వ్రేలు – వ్రేలిని వ్రేలిచే

కాలు కాలిని కాలిచే

చెల్లెలు – చెల్లెలిని చెల్లెలిచే

వ్రేలుఁ కాలు మొదలగువానికి ద్వితీయాది విభక్తులు పరము లగునప్పుడు ఇ వర్ణకము తత్పూర్వమున వచ్చి చేరును.

ఇన్ని – ఇన్నిటిని ఇన్నిటిచే ఇన్నిటియందు

ఎన్ని – ఎన్నిటిని ఎన్నిటిచే ఎన్నిటియందు

అన్ని – అన్నిటిని అన్నిటిచే అన్నిటియందు

ఇన్ని – ఎన్ని మున్నగు శబ్దములకు టి ఆగమముగా నగును.

ఏఱు – ఏటిని – ఏటిచే

తా బేలు – తాఁబేటిని – తాఁబేటిచే

ఏఱు మున్నగువానికి టి యాదేశ మగు

పగలు – పగలిటిని పగటిని

పగలు మొదలగువానికి టి వర్ణ మాగమాదేశ ములు రెండును నగు అప్పుడు టి కి ముందు ఇ వర్ణము గూడ వచ్చును

ఈ క్రింది రూపములఁ బరిశీలింపుము

అన్నిటిని – అన్నింటిని

కొన్నిటిని – కొన్నింటిని

పగలి ని – పగలింటిని

ఏటిని గోటిని

కొన్నిటియందు టి ంటి వర్ణకములు వైకల్పికముగ వచ్చెను.

కొన్నిటికి టి వర్ణక మొక్కఁటే నిత్యముగావచ్చెను

కాబట్టి హ్రస్వము మీఁది టి వర్ణకమునకు ంటి వికల్పముగా వచ్చును

దీర్ఘముమీఁదిదానికి రానేరదు

ఈ క్రింది శబ్దములందుఁ గానవచ్చు టి వర్ణక స్థితి పరిశీలింపుము

కన్ను – కంటిని – కంటియందు

విల్లు – వింటిని – వింటియందు

మన్ను – మంటిని – మంటియందు

పన్ను – పంటిని – పంటియందు

జున్ను – జుంటిని – జుంటియందు

మిన్ను – మింటిని – మింటియందు

ఇందలి ప్రతి పదమునకును ంటి వర్ణకము నిత్యముగా వచ్చెను – ఈ ంటి వర్ణకము పూర్ణాక్షరము దీర్ఘమా? హ్రస్వమా? అన్నిటికిని పూర్వాక్షరము హ్రస్వమే ఆ హ్రస్వాక్షరమే పదాదివర్ణము.

కాబట్టి ఎనాది హ్రస్వముపై వచ్చు టి వర్ణమునకు ం కి నిత్యముగా నగు

ఈ క్రింది శబ్దముకుఁ జేరు నౌపవిభక్తికముల బరిశీలింపుము

నోరు నోరిని నోరియందు

నోటిని – నోటియందు

ఇ టి లు రెండును బర్యాయమున వచ్చెను

దీనిచే కొన్ని పదముకు ఇ టి వర్ణకములు పర్యాయముగాఁ జేరుచుండును

ఈ క్రింది వానికగు నౌపవిభక్తికము గపనింపుము

గోయి గోతిని గోతినుండి గోతియందు

నూయి నూతిని నూతినుండి నూతియందు

గోయి నూయి మున్నగువానికి తి వర్ణకంబునిత్యంబు

గోయి గోతులు

నూయి నూతులు

పైపదము లే విభక్తిలోనున్నవి? ప్రథమావిభక్తిలో ఔపవిభక్తికములు ద్వితీయా ద్యేక వచనంబుననే వచ్చును గదా ఇప్పుడు ప్రథమావిభక్తిలోనే తి వర్ణక మెట్లు వచ్చెను.

యి వర్ణాంతములైన గోయి నూయి వాయి చేయి మొదలుగువానికిఁ బ్రథమావిభక్తి బహువచనము మొదలుకొని ద్వితీయా ద్యేకవచన బహువచనములందు తి వర్ణకము వచ్చును

గోతియందు – గోతులందు మొ

తాఁడు + అన్ = తాఁటన్ (తాటితో)
గొడ్డలి + అన్ = గొడ్డటన్ (గొడ్డటితో)
ఊరు + అన్ = ఊరన్ (ఊరియందు)
నీరు + అన్ = నీటన్ (నీటియందు)

ఔపవిభక్తిక ప్రత్యయము లు చేర్చఁదగిన శబ్దములకు తృతీయా సప్తమీ విభక్తుల యేకవచనములో అన్ ప్రత్యయము వచ్చును

రేపటికి మాపటికి

క్రిందు మీదు రేపు మాపు శబ్దములకు ప్రత్యయము వచ్చినపుడు చివరి ఉ కారము అ కార మగును

అప్పుడు ఇప్పుడు ఎప్పుడు అను అన్యయములకు టి ప్రత్యయము వచ్చును దానిముందు ఉ కారము అకార మగును

అప్పటికి ఇప్పటినుండి ఎప్పటికి మొ

అభ్యాసము

1 ఏ యే వర్ణకములు ఔపవిభక్తికములని పేరు?
2 ఔపవిభక్తికము అన నేమి?
3 ఇటి లకు తివర్ణకమునకుగల యవకాశ భేద మేమి?
4 ఔపవిభక్తికములలో నేవి యే శబ్దమునకు లేవనో యుదాహరణ పూర్వకముగ దెలుపుము?
5 ఊరన్ నీటన్ వాతన్ ఇవి యే విభక్తులం? వీనికి లేని యూప విభక్తికము లెవ్వి?
6 మాపటి అప్పటినుండి వీనిలో వచ్చిన మార్పేమి?

9 సముచ్చయములు

గౌరియు శంకరుఁడును బురాణ దంపతులు

సీతయు రాముడును లక్ష్మీ విష్ణుమూర్తులు

కమలయుఁ బ్రభాకరుఁడును మిత్రులు

పై వాక్యములందలి యు ను, అను నక్షరములు వాని చెనుక 3 పదములలోనివే యగునా? ప్రత్యేక పదములా?

ఇవి ప్రత్యేక పదములే

వీని యర్థ మెట్టిది?

ఇవి రెండు పదములను సంధించుచున్నవి

రెండు పదములను గలుపునవి సముచ్చయములు

యు ను, అనునవి సముచ్చయములు

వానికి ధనము వచ్చినది కాని నాబుణము దీర్పలేదు

వర్షము వెలిసినది అయినను సూర్యుడు కనిపింపలేదు

ఆ కవి చాల పుస్తకములను రచించెను కనుకనే ప్రసిద్ధు డయ్యెను

నీవు కష్టించి చదివితివి కాబట్టి పరీక్షయందు జయము పొందితివి

పై వాక్యము లందలి – కాని అయినను కనుకనే కాబట్టి – యను పదములు చేయుపని యేమి?

ఇవి రెండు వాక్యములను గలుపుచున్నవి

రెండు వాక్యములను గలుపువి కూడ సముచ్చయ ములే

సముచ్చయము లన నేమి ?

రెండు పదములను గాని రెండు వాక్యమును గాని సంధించునవి సముచ్చయములు

హనుమంతుఁడును రావణుఁడును బోరాడిరి

పై వాక్యమందు ను వర్ణ మేల రెండు పర్యా ములు వాడఁబడినది ? ఇందువలన గ్రహింపవలసిన దేమి ?

సముచ్చయార్థక ను వర్ణము ద్వితీయపదము తరు వాతఁ గూడ నుపయోగింపఁబడును

యు ను అనునవి కళలా ? ద్రుతప్రకృతికములా ?

ఇవి ద్రుతప్రకృతికములు

కాని కాబట్టి యనునవి కళలు

సముచ్చయములు కళాద్రుత ప్రకృతికములు రెంటను గలవు

భాషాభాగములలో సముచ్చయములు పేర్కొనఁ బడలేదుకదా ఇవి నామవాచక సర్వనామ విశేషణ క్రియాపదములలో వేనిలోఁ జేరును ?

ఇవి పై వానిలో దేనియందునుఁ జేరవు

ఇవి యవ్యయములే యగును.

ప్రశ్నలు

1 సముచ్చయము అనగేమి?
2 వాక్యములను గలుపువారు రెంటిని చేర్చినము?
3 సముచ్చయము లేకపోయినచో భాషా గమనం కేయును?

ఈ క్రింది వాక్యములందుఁ గల సముచ్చయములను చేర్చినుము

1 వర్షము కురిసెనేని పంటలు బాగుగా ఫలించును
2 ఆఫ్రికా దేశపు ఫల వృక్షములలోన బైబిలచ్చులలోను సమాన్య ఖనిజములలోను విరాజిల్లుచున్నది
3 పరిజనము నాకు మాపును రేపును గావ్నా కగు
4 నీవొట్టువున నిన్నును నీవు మోసితివి
5 ఎంత లండియు మింటికై యెగురలేవు
6 పంక జాలియు నిచ్చమై బ్రతుకలేవు
7 కల్యాణాదిత్యు డెన్ని ప్రయత్నములు చేసినను నజయుఁ డాతనికి స్వాధీనము కాలేదు
8 ఇంటికి పోవుదునా? లేక యింకేమి చేయుదును అని యామె యాలోచించు చుండెను
9 నీ వేమి చేయుదువో నే నడుగకచ్చునా?
10 ఏ దేశమున బుద్ధదేవు డు రాజ్యసంపదను బరిత్యజించెనో యా దేశములోని యుకలిని జేను

10 క్రియలు - సింహావలోకనము

ధాతువు క్రియ - వీని భేద మేమి?

వచ్చు చదువు వ్రాయు మొ।।లయిన మూల పదము లు ధాతువులు Roo ట

కాల పురుష వచనములను దెలుపు ధాతుజ పదము క్రియ verb

సమాపకక్రియ - అసమాపకక్రియ యన నేమి?

వాక్యముయొక్క అర్థమును బూరిచేయు ధాతుజ రూపము సమాపక క్రియ Comp ete verb

వా డు బడికి వెళ్ళుచున్నా ఁడు

వా డు బడికి వెళ్ళెను

వా డు బడికి వెళ్ళఁగలడు

వాఁడు బడికి వెళ్ళును.

ఈ గీ తలుంచిన క్రియాపదములన్నియు సమాపక క్రియలే ఇట్టి యితర ధాతురూపములును సమాపకక్రియలే

వా డు బడికి వెళ్ళి

వాఁడు బడికి వెళ్ళక

వాఁడు బడికి వెళ్ళుచు

వాఁడు బడికి వెళ్ళిన

ఈ గీత లుంచినవి అసమాపకక్రియలు ఇవి వాక్యార్థమును బూర్తి చేయఁజాలవు ఇట్టి యితర ధాతు రూపములును అసమాపక క్రియలే Incomplete verbs

సకర్మక - అకర్మక క్రియ లన నేమి ?

కర్మతో గూడినక్రియలు సకర్మకములు Transitive verbs

కర్మ లేనివి అకర్మక క్రియలు Intransitive verbs

వాడు దేవుని బూజించెను (సకర్మకము)

వాఁడు నిద్రించెను (అకర్మకము)

సమాపకక్రియ లెన్ని విధములు ? కాల పురుష వచనములనుబట్టి సమాపక క్రియలు పలు విధములుగా నున్నవి

వర్తమానకాలము

	ఏక	బహు
ప్ర మహత్	చదువుచున్నాఁడు	చదువుచున్నారు
మహతీ	చదువుచున్నది	చదువుచున్నారు
అమహత్	చదువుచున్నది	చదువుచున్నవి
మ పు.	చదువు చున్నావు	చదువు చున్నారు
ఉ పు	చదువు చున్నాను	చదువు చున్నాము

ఈ విధముగా ధాతువునకు చున్నాఁడు చున్నారు మొదలయినవి చేర్చుటవలన వర్తమానకాల క్రియారూపము లేర్పడుచున్నవి

భూతకాలము (1)

ప్ర	మహత్	చది-ను (ఎను)	చదివిరి (ఇరి)
	మహతీ	చదిచెను (ఎను)	చదివిరి (ఇరి)
	అమహత్	చదిచెను (ఎను)	చది-ను (ఎను)
మ	పు	చదివిరివి (ఇరివి)	చిదివిరిరి (ఇరిరి)
ఉ	పు	చదివిరివి (ఇరివి)	చదివిరిమి (ఇరిమి)

ఇట్లు ధాతువునకు ఎను ఇరి మొదలయినఁ ప్రత్యయములను జేర్చినచో భూతకాలరూపము లేర్పడును.

భూతకాలము (2)

		ఏక	బహు
ప్ర॥	మహత్	చదివినాడు (ఇనాడు)	చదివినారు (ఇనారు)
	మహతీ	చదివినది (ఇనది)	చదివినారు (ఇనారు)
	అమహత్	చదివినది (ఇనది)	చదివినవి (ఇనవి)
మ॥	పు	చదివినావు (ఇనావు)	చదివినారు (ఇనారు)
ఉ॥	పు	చదివినాను (ఇనాను)	చదివినాము (ఇనాము)

ఇట్లు ధాతువునకు ఇనాడు ఇనారు మొదలగు ప్రత్యయములు చేర్చినను భూతకాలరూపము లేర్పడును

భవిష్యత్కాలము

ప్ర	మహత్	చదువఁగలడు (అఁగలడు)	చదువఁగలరు (అఁగలరు
	మహతీ	చదువఁగలడు (అఁగలడు)	చదువఁగలరు (అఁగలరు)
	అమహత్	చదువఁగలదు (అఁగలదు)	చదువఁగలవు (అఁగలవు)
మ	పు	చదువఁగలవు (అఁగలవు)	చదువఁగలవు (అఁగలరు)
ఉ॥	పు	చదువఁగలను (అఁగలను)	చదువఁగలము (అఁగలము)

ఈ విధముగా ధాతువునకు అగలడు అఁగలరు మొదలగు ప్రత్యయమును జేర్చుటవలన భవిష్యదర్థక ములేర్పడును

తద్ధర్మార్థకము (1)

ప్ర	మహాత్	చదువును (ను)	చదువుదుము (దుము)
	మహతీ	చదువును (ను)	చదువును (దురు)
	అమహత్	చదువును (ను)	చదువును (ను)
మ	పు	చదువుదువు (దువు)	చదువుదుము (దుము)
ఉ	పు	చదువుదును (దును)	చదువుదుము (దుము)

ఈ విధముగా ధాతువునకు ను దుము మొదలైన ప్రత్యయములను జేర్చుటవలన తద్ధర్మార్థకరూప మేర్పడును. ఇది యొకవిధము తద్ధర్మమున మూడు కాలములందును నున్న ధాతుస్వభావమును దెలుపును

తద్ధర్మార్థకము (2)

ప్ర	మహత్	చదివెదను / చదివెడిని (ఎదను / ఎడిని)	చదివెదరు (ఎదరు)
	మహతీ	చదివెదను / చదివెడిని (ఎదను / ఎడిని)	చదివెదరు (ఎదరు)
	అమహత్	చదివెదను / చదివెడిని (ఎదను / ఎడిని)	చదివెదను / చదివెడిని (ఎదను / ఎడిని)
మ	పు	చదివెదవు / చదివెదను (ఎదవు / ఎదను)	చదివెదరు (ఎదరు)
ఉ	పు	చదివెదను (ఎదను)	చదివెదము (ఎదము)

ఈ విధముగా ధాతువునకు ఎదును ఎడిని మొదలగు ప్రత్యయములు చేర్చినచో తద్ధర్మార్థక మేర్పడును ఇది మఱొక విధము.

ఈ తద్ధర్మార్థక రూపములలో మొదటి తరగతి రూపములు భవిష్యదర్థమును గూడఁ దెలుపును

ప్ర మహత్	చదువడు	(అ డు)	చదువను	(అను)
మహత్	చదువనడు	(అడు)	చదువిను	(అపు)
అహమత్	చదువడు	(అడు	చదువవు	అవు)
మ పు	చదువవు	(అవు	చదువను	(అను
ఉ పు	చదువను	(అను	చదువము	(అము)

ఈ విధముగా ధాతువునకు అఁడు అను మొదలైన ప్రత్యయములు చేర్చుటవలన వ్యతిరేకార్థక రూపము లేర్పడును ఈ వ్యతిరేకార్థము కేవలము తద్ధర్మ కాల రూపములకే కాని మిగిలిన వానికిఁ గాదు కాని మిగిలిన కాలరూపములకును దీనినే వాడుచున్నాము

సామాన్య ధాతువుల కీ విధముగా వర్తమాన భూత భవిష్యత్కాలల తద్ధర్మముందు పైనిచూపిన ప్రత్యయములు చేర్చినపుడు ఆయా రూపములు వచ్చును

విశేషధాతువులకు గొన్ని కొన్ని సమాపక—అసమాపక క్రియారూపముందు విశేషి రూపములు వచ్చును.

ధాతువు	కర్త కా	భూ కా	భవి కా	వ్య క్రియ	వ్య క్త్వా
వచ్చు	వచ్చుచున్నాడు	వచ్చెను	రా గల డు	రా డు	రా ఁ
లెమ్ము	లెమ్ముచున్నాడు	లెచ్చెను	లే గల డు	లే డు	లేక
చూచు	చూచుచున్నాడు	చూచెను	చూ గల డు	చూ డు	చూచుఁ
చచ్చి	చచ్చుచున్నాడు	చచ్చెను	చా గలడు	చావ డు	చావక
అగు	అగుచున్నాడు	అయ్యెను	కా గల డు	కా డు	కాక
పోవు	పోవుచున్నాడు	పోయెను	పో గల డు	పో డు	పోక
చూచు	చూచుచున్నాడు	చూచెను	చూడ గల డు	చూ డడు	చూడక
ఇచ్చు	ఇచ్చుచున్నాడు	ఇచ్చెను	ఈయ గల డు / ఈ గల డు	ఈయ డు	ఈయక / ఈక
నడచు	నడచుచున్నాడు	నడిచెను	నడవ గల డు	నడవ డు	నడవక

ఈ క్రింది ధాతువు రూపమును బరిశీలించుడు

భూ కా	తద్ధర్మ రూపములు
చేయు చేసెను మొ చేసినాడు	చేయుడును చేసెడిని
వ్రాయు వ్రాసెను మొ వ్రాసినాడు	వ్రాయుడును వ్రాయుచున్
పోవు పోయెను మొ	పోయెడును పోయెడిని మొ

ఇట చేయు మొదలయిన యు వర్ణాంత ధాతువులకు భూత తద్ధర్మ కాలములలో యు వర్ణమునకు సకారము వచ్చినది పోవు యొక్క వ కారము య కారమైనది

అసమాపక క్రియ

అసమాపకక్రియ లెన్ని విధములు? క్త్వార్థకము వ్యతిరేక క్త్వార్థకము శత్రర్థకము తుమున్నర్థకము చేదర్థకము ఆనంతర్యార్థకము - అని ఆఱు విధములు

వచ్చి కొట్టి వ్రాసి పోయి - యిట్లు ధాతువునకు చివర ఇ కారము వచ్చిన రూపములు క్త్వార్థకములు

రాక కొట్టక వ్రాయక పోక - యిట్లు ధాతువునకు అక క అను ప్రత్యయములు వచ్చిన రూపములు వ్యతిరేక క్త్వార్థకములు

72 239

చదువన్ చేయఁగన్ వ్రాయఁగాన్ - ఇన్లు అన్ గన్ గాన్ అనుపవి చివరఁగల రూపములు తుమున్నర్థక ములు

వినుచున్ నడచుచున్ - ఇన్లు చున్ ప్రత్యయాంత ములు శత్రర్థక రూపములు

అనినన్ చదివినన్ ఇన్లు ఇనన్ ప్రత్యయాంత ములు చేదర్థకములు

అనుడున్ఁ గొట్టుడున్ ఇన్లు డు ప్రత్యయాంతములు ఆనంతర్యార్థకములు

కర్త్రర్థక - కర్మార్థకములు

అది వ్రాయ బడుచున్నది ఇది చదువ బడుచున్నది

ధాతువునకు అఁబడు అను ప్రత్యయమును జేర్చుట పలనఁ గర్మార్థక మేర్పడును

నేను దానిని వ్రాయుచున్నాను (కర్త్రర్థకము)

నాచే అది వ్రాయఁబడుచున్నది (కర్మార్థము)

ఆత్మనేపదార్థకము

నేను వ్రాసికొనుచున్నాను ఆమె వండుకొనుచున్నది

ధాతువునకు కొను ధాతువు చేర్చినచో ఆత్మనే పదమగును. ఆత్మనేపదమనఁగా క్రియాఫలము గర్తనుపొందుట

వాఁడు వ్రాయుచున్నాఁడు

వాడు వ్రాసికొనుచున్నాడు

ఆ వ్రాత తన కొఱకే యుపయోగింపఁబడినచో ఆత్మనేపదార్థక మగును. అప్పుడు కొను ధాతువు చేర్చవలెను

ఈ కర్మార్థక ఆత్మనే పదార్థక ధాతువులకు వర్తమాన కాలాదులగు సమాపకములును అసమాపక ములును ఏర్పడును

దీనినిఁ జదువుము —

చదువుము — చదువుఁడు

ఈ రూపముల నేమందుము ?

ప్రార్థనార్థక రూపము లందురు

ధాతువునకు ఏకవచన బహువచనములందుఁ గ్రమ ముగా ము ఁడు ప్రత్యయములు చేర్చినచో ప్రార్థనార్థకము లేర్పడును.

రక్షించు+ము=రక్షింపుము తీర్చు+ము=తీర్పుము.

రక్షించు+డు=రక్షింపుడు తీర్చు + డు=తీర్పుడు.

ఇటవచ్చిన మార్పేమి ?

చు వర్ణము పు వర్ణముగా మాఱినది

ప్రార్థనార్థకమున ఇంచు చు అను ప్రత్యయముల చకారము ప కార మగును.

విశేష ధాతువులు

ధాతువులు	ఏక	బహు
అగు	కమ్ము	కండు
వచ్చు	రమ్ము	రండు
తెచ్చు తెమ్ము	తేఱుము తెండు	తేఱుడు
ఇచ్చు ఇమ్ము	ఈయుము ఇండు	ఈయుడు
కొను	కొమ్ము	కొండు
చచ్చు	చావుము	చావుఁడు
చొచ్చు	చొరుము	చొరుడు
పోవు	పొమ్ము	పొండు
చూచు	చూడుము	చూడుడు
తలచు	తలపుము	తలఁపుఁడు
నడుచు	నడువుము	నడువుఁడు మొ

మొలుచు కొలుచు పిలుచు గెలుచు మొదలగు వానికి నడచు ధాతువునకు వలెనే రూపము లుండును

ఈ రూపములను బరికింపుము

చేయుడము చదువుడము, వండుడము

ఈ రూపము నేమందురు ?

ఉభయ ప్రార్థనార్థక మందురు

ఇది యెట్లేర్పడినది ?

ధాతువునకు డము చేర్చినచో ఉభయ ప్రార్థనార్థక మేర్పడును

వీనిని జదువుము —

రక్షించెడున్ రక్షించుతన్ రక్షించుఁగావుతన్ రక్షించుఁగాతన్ రక్షించుఁగాకన్ - ఇవన్నియు నొకరిని ఆశీర్వదించునపుడు ఉపయోగించు రూపములు

రక్షించు మొదలగు ధాతువులకు ఎడున్, తన్ గావుతన్ గాతన్ గాక అను ప్రత్యయములు చేర్చ గా ఆశీరాద్యర్థకము ఏర్పడును

ధా తు జ వి శే ష ణ ము లు

ఆ వచ్చుచున్న బాలుఁ డెవ డు ?

ఆ వచ్చిన బాలు డెవఁడు ?

నీవు చదువఁగల పుస్తకమేది ?

ఆ వచ్చు పిల్లవానినిజూడుము

ఆటనుండి వచ్చెడి వాఁడు లేఁడు

ఆ రాని పిల్లవా-ని పేరేమి ?

ఇవి యేమో తెలియునా ? ఇవి ధాతువుల వలన నేర్పడిన విశేషణములు Verba Adject ves)

ఇవి యెట్లేర్పడును ?

వర్తమాన భూత భవిష్యత్కాల తద్ధర్మకాలములని నాలుగు కాలములు గలవుగదా ఈ నాలుగర్థములను బోధించు విశేషణము లివి

వచ్చుచున్న (వర్తమానకాల విశేషణము)
వచ్చిన (భూతకాల విశేషణము)
చదువఁగల (భవిష్యత్కాల విశేషణము)
వచ్చు వచ్చెడి వచ్చెడు (తద్ధర్మకాల విశేషణము)
రాని వ్యతిరేకార్థక విశేషణము
ఇవి యెట్లు ఏర్పడును ?

ధాతువునకు చున్న చేర్చిన వర్తమానకాల విశేషణ మేర్పడును Present part c p e)

కొట్టుచున్న వ్రాయుచున్న చదువుచున్న మొ

ధాతువునకు ఇన చేర్చిన భూతార్థక విశేషణ మేర్పడును Past part c p e

చేసిన చదివిన వండిన మొ॥

ధాతువునకు అఁగల చేర్చిన భవిష్యత్కాల విశేషణ మేర్పడును Future Part c p e

చదువఁగల, వ్రాయఁగల కొట్టఁగల మొ॥

ధాతువునకు ఉ ఎడు ఎడి చేర్చినచో తద్ధర్మ విశేషము లేర్పడును.

కొట్టు + ఉ = కొట్టు చదువు వ్రాయు చేయు, మొ

కొట్టెడు చదివెడు వ్రాసెడు చేసెడు మొ.

కొట్టెడి చదివెడి వ్రాసెడి చేసెడి మొ.

ధాతువునకు అని చేర్చినచో వ్యతిరేకార్థక విశేషణ మేర్పడును.

చేయని కొట్టని, వండని, మొ॥

విశేషధాతువులు

ఈక్రింది ధాతువుల భవిష్యత్కాల వ్యతిరేకార్థక విశేషణములు గమనింపుము

	భ కా వి	వ్య వి
వచ్చు	రాఁగల	రాని
తెచ్చు	తేగల	తేని
అగు	కాగల	కాని
ఇచ్చు	ఈఁగల ఈయఁగల	ఈని ఈయని
చచ్చు	చావఁగల	చావని చాని
చొచ్చు	చొరఁగల	చొరని
చూచు	చూడ గల	చూడని
పోవు	పోవ గల పోఁగఁ	పోరాని పోని
తలచు	తలవఁగల	తలవని
గెలుచు	గెలువఁగల	గెలువని మొ॥

చు వర్ణాంతము లగు నెల్ల ధాతువులకును రూపములు గెలుచు ధాతురూపముల వలెనే యుండును

రక్షింపని చదివింపని వీనినిఁ బరిశీలింపుము.

ఇట రక్షించు + అని యుండఁగా చు వర్ణము ప వర్ణమైనది

అభ్యాసము

ఇందలి సమాపక అసమాపకక్రియ క్రియావిశేషణములు తెలుపుము.

ఈ దేశమున లోయ, గలవు ఆ లోయలలో పువ్వులును ఫలములను లభించును దేశమున గల ముఖ్య పట్టణములకు కొలదులను

బాటలను నున్నవి ప్రజలు సామాన్యముగా గాలి వడకినే పోవుచుం దురు లేదా గుట్టలపై నేగుదురు వర్తకులు కొలనులపై పడవలమీద పోవుదురు ఆ పడవలు ఒల్లపులుగా నుండును

బాల్యమునసే రాజరాజు సంస్కృతాది భాషలలో మిగుల బాండిత్యము గడించినవా డగుటచే వయస్సు వచ్చిన యాతనికి వాఙ్మ యము పండకి మాధుర్యములు హృద్దతము లయ్యెను సంస్కృతభాషలో గల రామాయణ భారత భా వతములను నితర సాహిత్య గ్రంథములను చెక్కుమోటులు పఠించి యందలి యున్నత భావములకు దన్మయత్వము నొందు నుండెడివా డు కళావేత్తయు రసజ్ఞుడును నగు రాజరాజు నాస్థానము కళామందిరమై యొప్పుచుండెడిది బహుదేశము నుండి వచ్చిన పండిత ప్రవరుల శాస్త్ర చర్చలతోను వేదఘోషలతోడను సభాభవనము మార్మ్రోగు చుండెడిది జీవకళ లట్టిపడు పలువిధముల చిత్రములు మందిరమున నెల్లెడల నలంకరింప బడి యుండెడివి

వెంట శిష్యులు తోడురా వధూవరులును దృఢబుద్ధియు నోడ లేవున కేగిరి అపుడే తీరమున కేతెంచి యొక యోడనెక్కి వారు మహేం ద్రాదిత్యుని రాజధానియగు శశాంకపురమును జేరిరి మహేంద్రాదిత్యు డును సుందరసేన డు భార్యతో గూడ నేతెంచుట జూచి మిగుల వానం దించెను వెంటనే వా రచట నుండి వావావములపై నళకూపట్టణమునకు బయలుదేరి కొలది రోజులలో నటకు జేరిరి

భార్య పలికిన పలుకులకు గశ్యపు డు లోన విచారించి విజ్ఞాన దృష్టితో భావికార్యమును దెలిసిని ప్రాశ్యరీ ప్రపంచము సర్వ మును విష్ణుమాయా వీక్షితమై యున్నది దీనికై నీవు విచారింప వలదు కృపా పారీణు డగు వారికీశ్వ రుయొసర్చిన నిఖిల కార్యములను ఫలించును కాన నావారిని ధ్యానింపు మని హితోపదేశము గావించెను

11 కళాద్రుత ప్రకృతికములు

(సింహావలోకనము)

కంసునితోఁ గృష్ణు డిట్లనియె

పై వాక్యమున గల కృష్ణు డను పదము గృష్ణు డిట్లయ్యెను?

కంసునితోన్ + కృష్ణు డు = కంసునితో గృష్ణుఁడు

ద్రుతముపై వచ్చు పరుషములు సరళము లగు ననుటం బట్టి క కారము గ కార మయినది

ద్రుతే మన నేమి?

ద్రుత మనగా నకారము

ఎచ్చట న కారము ద్రుతము?

పదము చివరనున్న ను ని వర్ణము నెచ్చట నకారపు పొల్లుగా మార్చినను బొత్తుగాఁ దీసివేసినను అర్థము చెడదో అచ్చటి నకారము ద్రుతము

వచ్చెన్ను వచ్చెన్ వచ్చె

వచ్చితిన్ఁ వచ్చితిన్ వచ్చితి

ఇట్టి ను వర్ణములు ద్రుతములు

బోన్ను (ఈ ను వర్ణము పైవిధమున మాఱదు లోపింపదు)

కాని (ఈ ని వర్ణము పైవిధమున మాఱదు లోపింపదు

కావున ఇవి ద్రుతములు గావు

ద్రుతాంత పదముల కేమని పేరు ?

ద్రుతాంతపదములు ద్రుతప్రకృతికము లనఁబడును.

ద్రుతప్రకృతికములు కాని పదము నేమందురు ?

ద్రుతప్రకృతికములు కానివానిని గళ లందురు

ద్రుతప్రకృతిక శబ్దములను బేర్కొనుము.

ప్రథమాఁ కయి పట్టి యొక్కలు గాక మిగిలిన విభక్తి ప్రత్యయములతోఁ గూడిన పదములును ఉత్తమ పురుషైక వచనములును వాని క్రియాపదంబులును భూత తద్ధర్మార్థకంబుల ప్రథమ పురుషైక వచన క్రియలును నాశీరాద్యరకంబులగు ఎడున్ తన్ కావుతన్ఁ కాతన్ వర్ణకంబులును ద్రుత ప్రకృతికములును. శత్రర్థక తుమున్నర్థక చేదాద్యర్థక ఆనంతర్యార్థకములువలె ప్రభృతులగు నవ్యయములును ద్రుత ప్రకృతికములు యు ను అను సముచ్చయార్థకములు ద్రుతప్రకృతికములు

ఇక నే పదములు కళ లన బడును?

డు ము వు లు కూర్చి గుఱించి కయి పట్టి యొక్క యను విభక్తిప్రత్యయములతోఁ గూడిన పదము

లును, విశేషణ పదములును ము రు దు వు డు మి రి ది వి అను ప్రత్యయము లంతమందుఁ గల సమాపక క్రియలును, క్త్వార్థక వ్యతిరేకక్త్వార్థకములును ఇంచుక కొంచెము లోనగు నవ్యయములును గళ లన బడును

ఆశీరాద్యర్థకమగు కాక ప్రత్యయమును గళయే.

చదువుల నెల్లనుం దెలిసి

పై యెల్లన్ అనుపదము ద్రుకప్రకృతికము.

ఎల్ల చదువులు – ఇందలి యెల్లయను విశేషణము కళ నామవాచకమునకుఁ బూర్వమున గల యెట్లు యను నది కళ యనియు నామవాచకమునకుఁ దరువాత వచ్చు నెల్ల పదము ద్రుతప్రకృతికమనియు గ్రహించవలెను.

ఈ కళా ద్రుతప్రకృతికముల ప్రయోజన మేమి ?

పదములు కళ లయినచో సంధి యొకవిధముగను ద్రుతప్రకృతికము లయినచో మఱొక విధముగను నుండును

వాఁడు + ఏడి = వా జే డి (కళ)

వచ్చు + అనెను = వచ్చుననెను. (ద్రుతప్రకృతికము)

ప్రశ్నలు

1 ద్రుతమవగా నేమి?
2 ఎట్టి పదము ద్రుతప్రకృతిక మనబడును?
3 కళ లెన్ని?

అభ్యాసము

ఈక్రింది పదములందలి కళలను ద్రుతప్రకృతికములను గుఱుతింపుము

1 ఘనపుణ్యము జేసిన కవులకు గాని యిట్టి గౌరవమగదు
2 అస్తగిరి జేరె వదిగో గభస్తిమాలి
3 ఓహో అప్పుడే సాయంకాల మైనదా?
4 ఓరుగల్లాంధ్రరాజ్యమునకు బ్రసిద్ధిగాంచిన పట్టణము
5 ఇదిగూడ జాల బలహీనమైనది
6 ఆ రాతిగోట లోపలిభాగమున నొక శివాలయము గలదు
7 ఓరుగల్లులో దయారసు కస్త్రము లల్లిపారలకంటె చాము కొబుసము కంటె జాల సన్ననివి
8 ఇప్పటికి నీ పట్టణమున కేనే తమిక్కిలి యభివృద్ధిలో నున్నది
9 ఓరుగల్లు శిథిలములను బ్రతి ఆంధ్రుడును దప్పక చూడవలెను
10 ఈ పద మెల్లకాలమును నిల్చునే

12 సంధి

అకారసంధి

( ) సీతమ్మ భూదేవిపుత్రిక

(2) పుట్టినింటిపై స్త్రీలకు మక్కువ

(3) పుట్టినింటిపై నెనరికి మక్కువయుండదు?

(4 ఆ యంచ యందము ముచ్చటఁ గొల్పును

పై వాక్యము లందలి సీతమ్మ పుట్టినింటిపై పుట్టిన యింటిపై అంచయందము అను పదములలోని సంధులు విడఁదీయుము

సీత + అమ్మ = సీతమ్మ

పుట్టిన + ఇంటిపై } పుట్టినింటిపై

పుట్టిన + ఇనిటిపై } పుట్టివయింటిపై

అంచ + యందము = అంచయందము

సంధి యనగా నేమి?

పూర్వపర స్వరములకుఁ బరస్వర మేకాదేశ మగుటకు సంధి యని పేరు

స్వర మనగా నేమి?

అచ్చునకు స్వర మని పేరు

పూర్వపదస్వరములకు – మొదటిపదము తుదియచ్చునకును రెండవ పదమునందలి మొదటి యచ్చునకును బరస్వర మేకాదేశ మగుట – రెండవయచ్చు ఒక్కటేయాదేశముగా వచ్చుట సంధి యని పేరు.

పైపదములలో మొదటి వరుసలోని వాని తుది నచ్చు లేవి?

ప్రతిపదము చివరను అ కారమే యున్నది.

ఈ యకారము సంధి జరిగినపిమ్మట నేమైనది?

రెండవయచ్చు వచ్చినతోడనే యిది కానవచ్చుట లేదు

సీత + అమ్మ = సీతమ్మ యైనది

ఇచ్చట రెండవపదము మొదటను అ కారమే యున్నది

రెండు అ కారములకు నొక అ కారమే నిల్చినది

పుట్టిన + ఇంటిపై = పుట్టినింటిపై

అన్నప్పుడు రెండవ అచ్చయిన ఇ కార మాదేశమై మొదటిపదమగు పుట్టిన యను దానిలోని నకార మందలి అ కారము తొలగిపోయెను. మూడవ పదము పుట్టినఇంటిపై నని యున్నది

ఇచ్చటఁ బరస్వర మేకాదేశము కాలేదు

పుట్టిన + య్ + ఇంటిపై = పుట్టిన యింటిపై అని యడాగమము వచ్చినది

యడాగమ మెప్పుడు వచ్చును?

సంధి రానిచో యడాగమము వచ్చును.

రెండవ పదము మూఁడవ పదము నొకరీతి పదములే యయ్యు నొకచో సంధివచ్చి రెండవచోట సంధి రాలేదు దీనివలన నేమని గ్రహింతువు?

ఇచ్చట సంధి వైకల్పికము
సీతమ్మ యన్నప్పుడో?
సంధి నిత్యము
అంచయందము అను పదమున సంధి వచ్చెనా?

ఇచ్చట య డాగమమే వచ్చెను గనుక సంధిజరుగ లేదు

కళలైన అకారాంతములయిన తెలుఁగు పదములలో కొన్ని పదములకు సంధి నిత్యము కొన్నిటికి వైకల్పికము కొన్నిటికి సంధి జరుగదు

ఈ క్రింది సంధి విడఁదీయుము
ఒకానొక
ఒక + ఒక
ఇచ్చట సంధి నిత్యమా? వైకల్పికమా?
సంధి జరుగనేలేదా?

సంధి నిత్యమైనచో ఒకొక యను రూపమును, వైకల్పికమైనచో ఒకొక ఒకయొక యను రెండురూప ములును, సంధి లేనిచో ఒకయొక యనురూప మొక్కటి యును రావలసి యుండును. ఇవేమియును రాక

ఒకానొక
యను క్రొత్తరూపము వచ్చెను.
ఇట్లు అ కారమునకు సంధి బహుళమయ్యెమ
బహుళ మన లేమి ?

కొన్నిటికి నిత్యముగా సంధి జరుగుట కొన్నిటికి వైకల్పికముగా జరుగుట కొన్నిటికి సంధి జరుగక పోవుట మఱికొన్నిటికి క్రొత్తరూపము వచ్చుట

అకారమునకు సంధి బహుళము
రంగయ్య రామన్న చింతాకు
అను పదములకు రెండవరూపము కలదా ?
వీనికి రెండవరూపమే లేదు

అ కారాంతపదములకు అన్న అమ్మ అయ్య యను గౌరవవాచకములును ఆకు అను పదమును వచ్చుచో సంధి నిత్యము

మేనత్త - మేనియత్త మేనయల్లు డు - మేనల్లుడు
వీనికి సంధి వైకల్పికమేకదా
మే నాదులకు సంధి వైకల్పికము
రాక + ఉండెను = రాకుండెను రాకయుండెను
చేయక + ఉన్నాడు = చేయకున్నాడు
చేయక యున్నా డు
లేక + ఏమి = లేకేమి లేకయేమి ?

ఇట్టి వ్యతిరేక క్ర్యార్థములమీఁది అ కారమునకు సంధి వికల్పము.

అమ్మ + అనుగ్రహము = అమ్మ యనుగ్రహము

దాత + అతడు = దాత యతఁడు

అయ్య + అనెను = అయ్యయనెను

పై పదముల సంధి వచ్చెనా?

సంధి జరుగలేదు ఏల?

స్త్రీ వాచక తత్సమ సంబోధనాంతముల అ కార ముఁకు సంధిరాదు

అమ్మ - స్త్రీవాచకము

దాత - తత్సమము

అయ్య - సంబోధనాంతము

ఇ కార సంధి

లక్ష్మమ్మ దాసరయ్య

అను పదములలోని సంధులు విభజింపుము.

లక్ష్మి + అమ్మ దాసరి + అయ్య

అమ్మ అయ్య యను గౌరవవాచకములు చేరునపుడు
ఇ కారాంత నామవాచకములకు సంధి నిత్యము

(నీవు) చదివితివి+ఏ = చదివితి వే

పలికితివి+ఎందుకు = పలికితి వెందుకు

నడచితివి+ఎప్పుడు = నడచితి వెప్పుడు

(మీరు) చూచితిరి+ఇప్పుడు = చూచిరి రిప్పుడు

వచ్చితిరి+అంతటన్ = వచ్చితి రంతటన్

పై పదములందలి మొదటి వరుసలోని మాట లేవి ? ఏ భాషాభాగము లగును ?

అన్నియును క్రియాపదములు

వీనికిఁ గర్తృపదము లేవైయుండును ?

నీవు మీరు అను మధ్యమపురుష సర్వనామములై యుండును

ఈ క్రియాపదముల తుదిస్వరము లేవేవో చెప్పుము

అన్నియును ఇకారాంతములే

సంధి వైకల్పికమా ? బహుళమా ?

సంధి నిత్యముగా జరిగెను.

కళలైన మధ్యమపురుషక్రియలందలి ఇ కార మునకు సంధి నిత్యము.

చదివిరి+ఎల్లరు = చదివిరెల్లరు చదివిరి యెల్లరు

(వారు) చూచిరి+అంతన్ = చూచిరంతన్

చూచిరి యంతన్

(మేము) నడచితిమి + అటకున్ = నడచితిమటకున్
నడచితిమి యటకున్

వెళ్ళితిమి+అపుడు = వెళ్ళితిమపుడు వెళ్ళితిమియపుడు

పై క్రియ లే పురుషములకు వచ్చును?

ఉత్తమ ప్రథమ పురుషములకు వచ్చును

వాని తుదియచ్చు లేవి?

ప్రతి పదమును ఇ కారాంతమే

సంధి నిత్యమా? బహుళమా?

సంధి వైకల్పికము ఎల?

కళలైన ప్రథమోత్తమ పురుషముల ఇ కారమునకు సంధి వైకల్పికము.

చూచి + అడిగెను = చూచి యడిగెను.

విని + అనెను = విని యనెను

వెళ్లి + ఉండెను = వెళ్ళియుండెను

పై చూచి వెళ్ళి విని యనునవేభాషాభాగములు?

అసమాపకక్రియలు వీనినే క్త్వార్థకము లందు

ఈక్త్వార్థికము ఇ కారమునకు సంధి జరిగెనా?

సంధి జరుగ లేదు

కళయైన క్త్వార్థక ఇ కారమునకు సంధి రాదు.

ఈ క్రింది సంధులను గమనించుము.

ఏమి+అనెను=ఏమనెను ఎమి యనెను

ఏమి+ఎమి = ఏమేమి ఏమి యేమి

ఎది+ఎది =ఏదేది ఎది యేది

అది+ఎక్కడ = అదెక్కడ అది యెక్కడ

ఇది+ఎవరిది = ఇదెవరిది ఇది యెవరిది

ఏమి మొదలైన పదముల తుదిని గల స్వరమేమి?

అన్నియును ఇకారాంతములు

సంధి జరిగెనా?

సంధి వైకల్పికముగా జరిగెను

కళలైన మి మొదలగువాని ఇ కారమునకు సంధి వైకల్పికము.

ఈ క్రింది సంధులను బరిశీలింపుము

రామునికిన్+ఇచ్చితిని = రాముని కిచ్చితిని

రామునికి నిచ్చితిని

హరికిన్+ఆనందము = హరికానందము,

హరికి నానందము.

పై పదముల ఇ కారమునకు సంధి యేర్పడు వైకల్పికమయ్యెను.

అవి ద్రుతాంత పదములు

ద్రుత మున్నప్పు డొకరూపము లోపించినప్పు డొక రూపమును వచ్చెను

షష్ఠీవిభక్తి ప్రత్యయమైన కిన్ అనుదానికి సంధి వికల్పము

ప్రశ్నలు

1 ఎట్టి ఇ కారమునకు సంధి నిత్యము ?
2 ఏయే ఇ కారమునకు సంధి జరుగదు
3 ఎట్టి ఇ త్వగుణకు సంధి వైకల్పికము ?

అభ్యాసము

ఈ క్రింది వాక్యములలోఁ గల ఇ కార సంధులు గుర్తించి వానిని విభజించి సూత్రముఁ దెలుపుము.

భోగినియా ? కృతియా ?
2 శ్రీవారి యాస్థానమునకు విచ్చేయుఁడు
3 చక్కని యూహ తోఁచినది
4 ఈమె యెంత సాహసికురాలు
5 ఆలోచించి యుత్తరమిమ్ము
6 ఆమెతఁ డడిగిన కొక్కాను
7 ఏమేమి నిను దూఱెనా యతఁడు ?
8 ఇది ఏపాటి ప్రయోజనం బగును ?
9 రవి యస్తంగతుఁడయ్యె నిప్పుడు
10 ఏదెట్టులైన నీ పదములే గతియంటి గదయ్య శ్రీహరీ

ఉ కా ర స ం ధి

రాము కు + అడిగెను = రాముఁ డడిగెను

వసువు + ఇట్లనెను = వసు విట్లనెను

కలము + ఏమైనది = కల మేమైనది ?

పై మొదటి పదముల చివరఁ గల స్వరము గుర్తింపుము

ప్రతి పదము చివరను ఉకార మున్నది

వీని యన్నింటికిని సంధి వచ్చెనా ?

అన్నింటికిని సంధి జరిగెను.

కళలైన ఉకారాంత పదములకు సంధితప్పక జరుగును.

ఈ క్రింది సంధుఁను బరిశీలింపుము

నన్నున్ + అడిగెను = నన్నడిగెను, నన్ను నడిగెను.

నా కొఱకున్ + అరసెన్ = నా కొఱ కరసెను,
నాకొఱకు నరసెను.

నాకున్ + ఇమ్ము = నాకిమ్ము నాకునిమ్ము

ఇచ్చట సంధులు నిత్యములా ? వైకల్పికములా ?

వైకల్పికములు

వైసంధులు వైకల్పికము లగుటకుఁ గారణమేమి ?

ప్రతి పదముతుదిని ద్రుత మున్నది ఒకతూరి ద్రుతము వారి ఉ కారము నిలిచినపుడు సంధివచ్చినది ద్రుతము నిలిచినపుడు ద్రుతసంధి జరిగి మఱియొక రూపము వచ్చినది

నా యఁందున్ + ఉండెన్ = నాయందుండెను,
నా యందు నుండెను.

ఇచ్చట గూడ సంధి వైకల్పికమే కదా ?

ఈ క్రింది సంధులను చూడుము

నచ్చుచున్ + ఉండెన్ = నచ్చుచుండెను
నచ్చుచు నుండెను

చూచుచున్ + అరిగెను = చూచుచరిగెను
చూచుచు నరిగెను.

ఇచ్చటను సంధులు వైకల్పికము

ఎట్టి ఉ కారములకు సంధి వైకల్పికము ?

ద్రుతప్రకృతికములైన ద్వితీయాది విభక్తులందలి ఉ కారమునకును, శత్రర్థక చువర్ణమునందలి ఉ కార మునకును సంధి వైకల్పికము

ప్ర శ్న లు

ఈ క్రింది పదములు సంధించి సూత్రము గాని సూత్రార్థముగాని తెలుపుము

(1) అక్క + అజ్ఞ (2) కారు + ఆకు (3) వచ్చిన + ఱంతటన్
(4) ఆత్త + ఇల్లు (5) నీవు + ఆడుదువు (6) వాడు + ఎక్కడ
(7) నీకున్ + ఇచ్చెదను (8) రామునిఁగొనుచున్ + అడిగితిని (9) ఇంటి యంచున్ + ఉన్నాను (10) రాము + అమ్మ

ఈ క్రింది వాక్యము లంవలి సంధులు విభజించి యవి యే సంధులో చెప్పి సూత్రము తెలుపుము

ఆవ్వ డదయు డు మఱల బలికెను
2 ఆతని కనులనుం దశ్రుజలము నిండెను
3 కంఠము రద్ధ మ్యెను
4 భిక్షుక్ లోక డు దర్శనార్థమ్ వచ్చినా డు
5 ఒక యపరిచితమూర్తి సభలోనికి వచ్చెను
6 మహారాజు కతడు భిక్షుకు డుగా గన బడలేదు
7 మీకేమి కావలెనని యడిగెను
8 నిన్ను నీవు సగర్వించుకొనుట కేమైన హెప్పుకొందువా ?
9 వా కిదివఱ కాత్మవిశ్వాసమే యుండెడిది
10 కారణమడుగకద్ద
11 సభాసదు లాశ్చర్యాక్రాంతులైరి
12 మీరు ధరణీశ్వరులు
13 ఈ హృదయ మిట్టివీరాగ్రణికే యర్పితమయ్యెన
14 వీరాగ్రేశ్వరా నీ వర్చనీయు డవు
15 అతి డొక పదునుబాకు నామూలాగ్రముగ గంరమున గ్రుమ్మ కొనెను

ఎ ఏ ఒ ఓ కారాంత పదసంధి

వదినె + ఇచ్చెను = వదినె ఇచ్చెను

నేనే + అడిగితిని = నేనేయడిగితిని

అదియె + ఇదిరెు = అదియెు యిదియెు

అదో + ఇదో = అదో యిదో

ఇచ్చట నేమి సంధి వచ్చినది ?

అన్ని యెడలను యడాగమమే వచ్చినది

కాబట్టి ఎ వ ఒ ఓ కారములకు సంధి రాదు యడాగమమే వచ్చును

త్రిక సంధి

ఇమ్మహి దున్నంగనే యిట్టి మహాత్ములో

ఈమహి దున్నంగనేల యిట్టి మహాత్ములో

"ఎవ్వాని వాకిట నిభమద పంకంబు

రాజభూషణ రజోరాజి నడ గు"

"ఏవాని వాకిట నిభమద పంకంబు

రాజభూషణ రజోరాజి నడ గు

"అన్నరనాథు జూచి చరితార్థతఁ గాంచితి నంచు నెంచితిన్"

"ఆ నరనాథుఁజూచి చరితార్థతఁ గాంచితి నంచు నెంచితిన్"

పై ప్రతివాక్యమునందును వరుసగాఁ గల అన్నర నాథు, ఆ నరనాథు ఇమ్మహి ఈమహి ఏవాని ఎవ్వాని అను పదములఁ బరిశీలింపుము ఈ జంటపదములు సమానార్థకములు

ఆ నరనాథు ఈమహి ఏవాని అను పదములందలి

ఆ ఈ ఏ అను పదములు చేయు పనియేమి ?

ఇవి నిర్దేశక విశేషణములు

వీనిపై గ్రహముగా సరనాథు మహి వాని యను నామవాచక సర్వనామ పదములు వచ్చినవి

వీని రూపాంతరములు అన్నరగాథు ఇమ్మహి ఎవ్వాని యను పదములు

ఈ రూపాంతరములలోఁ గు మాప్పలేమో గమనించుము

ఆ ఈ ఏ అను నీ విశేషణ త్రికము హ్రస్వమై అ ఇ ఎ అను రూపము లందినది వీనిపై వచ్చిన విశేష్యముల తొలి యక్షరములకు ద్విత్వము వచ్చెను

దీనినే త్రికసంధి యందురు

త్రికము లన నేమి?

ఆ ఈ ఏ యను నిర్దేశక విశేషణముల కు Demonstrat ve ad ectives త్రిక మని పేరు

త్రికసంధి యనగానేమి?

ఆ ఈ ఏ లపై వచ్చు నామముల తొలి వర్ణము లకు ద్విత్వమును ఆ ఈ ఏ లకు హ్రస్వరూపమును నైకల్పికముగా నగుట

ఈ క్రింది సంధులను బరిశీలింపుము.

ఆ + అర్జునుఁడు = ఆ యర్జునుఁడు అయ్యర్జునుఁడు

ఈ + అశ్వము = ఈ యశ్వము ఇయ్యశ్వము

ఏ + అది = ఏయది ఎయ్యది

పై త్రికముపై వచ్చిన యక్షరములు అచ్చులా? హల్లులా? అచ్చులే చేరెను.

అచ్చునకు ద్విత్వము వచ్చునెట్లు?

హల్లుపై హల్లు వచ్చునే కాని యచ్చుపై నచ్చు రాదు కనుక నీ యచ్చులస్థానమున వచ్చు నక్షర మేది?

య కార మాగమ మైనది
ద్విత్వ మీ య కారమునకే వచ్చెను
దీనిచే గ్రహింప దగిన దేమి?
త్రికము పైవచ్చు స్వరములకు యడాగమ మగును
దానికి ద్విత్వము వైకల్పికముగ నగును.

అ భ్యా స ము

ఈ క్రింద నీయ బడిన పదములను సంధింపుము.

ఏ + రాజు ఆ + భూపతి, ఈ + కంఠీరవము ఈ + ఆజ్ఞ ఆ + అవనీశ్వరు డు ఏ + గజము, ఈ + మని ఏ + వెన్నెల ఆ + అంద

అ భ్యా స ము

ఈ క్రింది సంధులను విడదీసి సూత్రార్థ మెట్లన్న యించునో తెలుపుము.

1 అప్పలుగాకి కూ కింకు నయ్యెడ భీతిపడించి రందఱున్
2 ఇక్కరణా కహీనకడ వెన్నుఁడె దొడ్డనిపైన నిల్చునే
3 ఎయ్యెడలం దానెత్తిచ్చి కరగిపోపిన నిత్తడి బంగార మగునె?
4 ఇచ్చోట నిల్చియుండెనుగదే మన పూర్వపువారి కీయతుల్
5. ఎవ్వానిదృష్టిలో వెల్లరు మెత్తురవ్వా డెపో చరితార్థుఁ డుర్వరను

గసడదవాదేశసంధి

ఈ క్రింది పదసంధులఁ బరిశీలింపుము

(1) కూరగాయలు (2) కాలు సేతులు (3 టక్కు-డెక్కులు (4 తల్లిదండ్రులు 5 ఊరువల్లెలు

కూర + కాయ+లు కాలు+చేయి+లు టక్కు- + డెక్కు- + లు

తల్లి + తండ్రి + లు ఊరు + పల్లె + లు

అన్నిటికిని చివర బహువచనార్థక లు ప్రత్యయము చేరుచున్నది ఇది మినహాయించి తక్కిన జంట పదములందును సంధిమూలమునఁ గలుగు మార్పులను గమనించుము

కూర+కాయ=కూరగాయ ఇచ్చటి రెండవ పదము నందలి క కారమునకు గకార మాదేశమయ్యెను

ఇట్లే కాలు+చేయి=కాలు సేతులు చ వర్ణమునకు స వర్ణమాదేశము.

టక్కు- + డెక్కు- = టక్కు-డెక్కులు టకారమునకు డకార మాదేశము.

తల్లి + తండ్రి = తల్లిదండ్రులు తవర్ణమునకు దవర్ణ మాదేశము.

ఊరు + వల్లె = ఊరువల్లెలు పవర్ణమునకు వ వర్ణా దేశము

ఈ జింట పదములలో కచటతప లకు గసడదవ లాదేశము లయ్యెను

దీనినే గసడదవాదేశ సంధియందురు

వీనిని బలిశీలింపుము

బీద + ఆలు = బీదరాలు

పేద + ఆలు = పేదరాలు

గాలెంత + ఆలు = గాలెంతరాలు

బీద మొదలయిన శబ్దములకు రుగాగమము వచ్చినది. దీనిని రు గాగమ సంధి యందురు.

వీనిని జూడుము

అను + ఒక = అనుఒక

చేయు + అగ్గడు = చేయునగ్గడు

కొల్లడు + ఇతఁడు = కొల్లడు నితఁడు

అను మొదలగునవి తద్ధర్మార్థక విశేషణములు ఉ కారాంతములయిన తద్ధర్మార్థక విశేషణములకు అచ్చు పరమగునపుడు ను గాగమము వచ్చును

ఏడవతరగతి

వీనిని బరిశీలింపుము

సరసము + మాట = సరసపుమాట

విరసము + వచనము = విరసపు వచనము

ఇకు ము ప్రత్యయమునకు పు గాగమము వచ్చినది

ఈ క్రింది గంధి పరిశీలింపుము

ముద్దు + ఉంగరము = ముద్దుటుంగరము

నిలువు + అద్దము = నిలువుటద్దము

వేల్పు + ఆవు = వేల్పుటావు

దుక్కి + ఎద్దు = దుక్కిటెద్దు

మిద్దె + ఇల్లు = మిద్దెటిల్లు

తేనె + ఈగ = తేనెటీగ

దీనిని టు గాగమ సంధి యందుము

13 విరామచిహ్నములు

(సింహావలోకనము)

ఈ క్రింది ప్రతి వాక్యాంతమునఁ గల చిహ్నములను గమనింపుము

(1) మూడువైపుల నీరు నొకవైపు భూమియుఁ గల భూభాగమునకు ద్వీపకల్పమని పేరు

(2) హిందూదేశ మొక ద్వీపకల్పము

(3) జలమధ్యమునఁ గల భూమి లంక లేక ద్వీప మనఁబడును

(4) సింహళ మొక ద్వీపము

ప్రతి వ్యాక్యావసానమున) గుర్తున్నది
దీనికి వాక్యాంత బిందువని పేరు
వాక్యాంత బిందువు యొక్క ప్రయోజన మేమి ?

వాక్యాంత బిందువు వాక్యము పూర్తి యగుటను దెలుపును

వాక్యాంత బిందువు పుపయోగింపబడనిచో గలుగు నష్ట మెట్టిదో చూడుము

చాణక్యుడు మహాపండితుడు అతడొక పర్యాయము సందరాజును జూడఁబోయెను భారతదేశమును గబళింపవచ్చు నలెగ్జాండరు మూలమున సంభవింపఁగల విపత్తునుండి దేశమును రక్షింపు మని మాగధప్రభు నర్థింప వలయునని యాతని సంకల్పము తన సంకల్పము స్పష్టీక

రించు నవకాశమే యాతనికి గలుగ దయ్యెను దైవేచ్ఛ మన యిష్టానుసారము నడుచునా చంద్రగుప్తునికి దక్కవలసిన గౌరవము నందుల కెక్లు దక్కును

పైభాగమంతయు జదివిన గాని వాక్యవిభజన కవకాశము కలుగదు వాక్యవిభజన చేసినగాని భావము గోచరింపదు. వాక్యాంత బిందువు త్వరలో భావగ్రహణ మొనర్చుటకు సాయపడును

ఈ క్రింది వాక్యమును జదువుము

సెల్యూకస్ విశేషబలముతో హిందూదేశముపైబడి పర్వతికాదుల సహాయమున దన ప్రభుత్వము స్థాపింప దుంచి బయలుదేరెను పర్వతకుడు హతుడయ్యె ననియును నతని పుత్రుడు మలయకేతువు చంద్రగుప్తుని కనుకూలుడయ్యె ననియును విని మున్ను జయించినంత సులభముగా భారతమును జయింప రాదని గ్రహించెను దురహంకారము భారతీయులయందలి యగౌరవ భావము సామ్రాజ్య కాంక్ష తన్ను ముందునకు ద్రోయ నవశుడై యుద్ధమున బడి చంద్రగుప్తునిచే నోడింప బడి కుమార్తెను విశేష ద్రవ్యమును నతనికి సమర్పించుకొని చావుదప్పి కన్ను లొట్టపోయినంత పనియై జీవములతో బయట బడెను.

వాక్య మధ్యమున నుపయోగింప బడిన చిహ్నములు చేయు పని యేమి?

ఒకే విధమైన భాషాభాగములను విభజించుటకు ఏక దేశాంశక ముపయోగింపఁ బడును

ఏకదేశాంశమునకు ( ) ఉన్న

దీని నాంగ్లభాషలో Comma కామా అందురు

వాక్యాంతబిందువునకు (Full stop) ఫుల్‌స్టాప్ అని పేరు

ఈ క్రిందఁగల వాక్యములలోఁగల మూఁక చిహ్నము చేయుపనిని బరిశీలింపుము

ఎవని జయించుట తనకు గులోని వార్తయనిపించెనో ఎవని యూదార్య మూలమునఁ దనశరీర మేము పర్యాయములు పునఃపునర్జన్మములందెనో యెవని శౌర్య ధైర్యాది సద్గుణములు సమస్తభారతము ముక్తకంఠమున గీర్తించెనో యట్టి పృథ్వీరాజు నిస్సహాయుఁడై యపగతవిభవు డై తనకు బందియయ్యె ననుట ఘోరికి బ్రహ్మానంద కారణమయ్యెను హాహూ వీరాయఁడే యిట్టి ద్రోహము తలపెట్టఁడే జయచంద్రుఁడే యనుకూలుడు కాఁడేని యాతని కీయనకాశ మెట్లు లభించెనిదో కదా

పైని రెండు మహావాక్యములున్నవి ఒక్కొక్క మహావాక్యములో నెన్నో యుపవాక్యములున్నవి ఉప వాక్యానస్థానమున అర్ధాంశబిందువుపయోగింపఁబడును.

అర్ధాంశ బిందువుపవాక్య విభజన కుపయోగించును

(1) మిడుతెల దండునలె మొగలుసేనలు రాజపుత్ర స్థానము నానరించెను. ప్రతాపుడను సగ్నిశిఖవలన నెనిమి నెంటనే యడవి నాశములయ్యెను

(2) మానంహుఁడు సక్రోధుఁడై చెవులు మూసికొంచెను. నీవు నచ్చనిపుడు నీమామ యగ్గబుననుగూడ దెచ్చుకోయను నుడు లాతనికి విన్నవించెను

(3) ఓ కవి నీ వింకను రాజవృత్తముపై భ్రాంతి విడువనైతివి ఇది ప్రజాభుక్వ మని యెఱుఁగవా?

ఇందలి ప్రతి వాక్యమునందును రెండేసి వాక్యములున్నవి ఈ రెండు వాక్యములును స్వతంత్రములే కాని వాని పరస్పర సంబంధమునఁగాని భావము పూర్తిగా వ్యక్తమగుటలేదు ఇట్టి పరస్పర సంబంధము గల స్వతంత్ర వాక్యముల సంబంధము దెలుపుటకు Colon (కోలన్) ఉపయోగింపఁబడును - దీనినే న్యూన బిందు వందురు

న్యూన బిందువు (పరస్పరాన్వయముగల రెండు స్వతంత్ర వాక్యముల నడుమ నుపయోగింపఁబడును

కృష్ణదేవరాయలే యుద్ధమున జయింపలేదు

పై వాక్యమునందలి చిహ్నమునకు రాగచిహ్న మని పేరు ఇది సంబోధనముందు నాశ్చర్యార్థకము చెంత నుపయోగింపఁబడును

ఆశ్చర్యాద్యర్థికమునకు రాగచిహ్నమునకు భేదము లేదు

దేవునితోడుగా సత్యప్రమాణము చేసి నే నబద్ధము చెప్పను? సత్యమే చెప్పుదును?

పైవాక్యాంత చిహ్నములను గమనింపుము
ఇవి ప్రశ్నార్థకములు

ఈ ప్రశ్నార్థకములే లేక వాక్యాంత బిందువే యుపయోగింప బడినచో రచయితభావమే మాఱెడిది

ఇందునను నీవేమని గ్రహించితివి ?

విరామచిహ్నము వ్యత్యస్తమైనచో వాక్యభావము కూడ వ్యత్యస్తమగును

పురుషోత్తము డచెగ్గొండపతో నిట్లనెను. నీవొక దేశమునకు రాజవు నేనొక దేశమునకు రాజను ఒక రాజు మఱొకరాజు నెడల నెట్లు ప్రవర్తించవలెనో నీవు నట్లే ప్రవర్తింపుము

ఇందలి " యను చిహ్నము లేమి తెలియఁ జేయును ?

ఇవి యొక రన్నమాటలను యథావిధముగ ననుకరించుట కుపయోగ పడును.

వీని ననుకరణ చిహ్నము లందురు

అనుకరణ చిహ్నములు విశేషముగాఁ బ్రత్యక్షవాక్యము నందగపడును

రాముఁడు (జమదగ్ని కొడుకు ముయ్యేడుమాఱులు క్షత్రియవధ గావించెను

రాముఁడు (కృష్ణుని యన్న) తన హలమెత్తి హస్తినగరమును దల్లకిందుసేయ నుంకించెను.

రాముఁడు (దశరథ పుత్రుడు) పామరాపవాదము నైన మన్నించి సీత నడవులకు బంపెను

పై వాక్యములందుఁ గుండలియొక్క ప్రయోజన మేమి?

అర్థ స్పష్టీకరణమునకు వాడఁబడు పదములు కుండలిలో నుండఁ బడును

అభ్యాసము

ఈ దిగున నీయఁ బడిన వాక్యసమూహమునఁ దగు విరామచిహ్నము నుంచుము

మన దేశములోని విద్యావిధానము బాలికల విద్యా విషయమునకంటె బాలుర విద్యావిషయముననే యెక్కువ శ్రద్ధ చూపుచున్నదని యాక్షేపణగలదు - మహాశక్తిమంతులగు పురుషులు కూడ ప్రేమభక్తి స్వరూపిణియైన స్త్రీని మార్గదర్శకురాలినిగా భావించుచున్నారు స్త్రీలు నిజమైన మార్గదర్శకురాండ్రుగా నుండవలెనన్నఁ బురుషులతో సమానముగా విద్యావంతులైనవారి స్థాయిని అందుకోవలసియుండును కాబట్టి మన పాఠశాలలలో బాలురు బాలికలు దాదాపు సమానముగా నుండవలెను - అని రష్యాలో రాయబారిగా నియమింపఁబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేఁటి యుదయము త్యాగరాజనగరు శారదా విద్యాలయమునందు జరిగిన సమావేశమం దుద్బోధించిరి

ఆకాశమున గాఢమబ్బులు క్రమ్మి గాఢాంధకార మున దారి కన్పింపక కొట్టుమిట్టాడుచున్న సమయములో

గృష్ణు నంతటి శక్తిశాలికూడ రాధనే మార్గదర్శినిగ భావించెను. భక్తిప్రేమస్వరూపిణియైన శ్రీని మహా పురుషు లెందుకో మార్గదర్శినిగ బరిగణించిరి ఈ సంప్ర దాయము జూలూ జాతులలోనే కాదు మన ప్రాచీను లలో గూడఁగలదు ఈ యాదర్శమును దృష్టియందుంచుకొని వర్తింపనలెనని నా మనవి అనియును శ్రీ రాధాకృష్ణన్ ప్రసంగించెను

శ్రీ అరవిందు డు గంభీర స్వరముతో ఇట్లనెను నాకు సంబంధించినంతవఱకు భావికార్యకలాపములు ముం దుగనే నిర్ణీతములై యుండ బోవని నే నిదివఱకే చెప్పి యున్నాను నలుగురికోసమని వచ్చి తిరుగు ప్రారంభించి నట్లయిన నా విధ్యుక్తధర్మములను నిర్వహింపఁజాలనని స్పష్టముచేసెన నిప్పటికిఁ జాలునని భావింతును ఆధ్యా త్మికశక్తికి దాని కనుగుణమైన యొక స్పష్టస్వరూప మున్నది అది మనకు తెలిసెన యొక ప్రవాహరూపమును బొందఁగలదు దానిని మనము మన యిచ్చవచ్చిన యొక స్థూలరూపములోఁ బ్రవహింపఁజేయవచ్చు ఇది యాధ్యా త్మిక చైతన్యాంతర్గతమైన శక్తి వాస్తవస్థితి అయినచో జగత్తులో నేదో యొక చోట నొక ప్రత్యేక ప్రయోజనమును సాధించు నిమిత్త మెట్టి సూక్ష్మశక్తినైనను నది యాధ్యా త్మిక మానసిక జీవశక్తులలో నేదైనగావచ్చును బుద్ధి పూర్వకముగా ప్రయోగించుటకూడ సాధ్యమే ఆ చక్షు ర్గోచరములుగాని కాస్మిక్ తరంగములు విద్యుత్ప్రవాహ ములు వంటి భౌతికశక్తు లున్నట్లుగనే భావ ప్రవాహములు దుఃఖాగ్రహములవంటి భావోద్వేగతరంగములు మానసిక

తరంగములుగూడ మనము పంపినవో నలువైపులఁ బ్రసరించి యవి యెక్కడనుండి వచ్చుచున్నవో వారికిఁ దెలియకుండ నిశ్చలులపై దమ ప్రభావమును ప్రదర్శింపఁగలవు ఇట్టి ప్రసారము తమవైపు వచ్చుచున్న సంగతి వారికి దెలియక పోవచ్చును

ఎప్పుడొక్కొ బుద్ధివైనను నొక క్రమప్రకార మేకొన్న నదొక యందము జందమును కాని కాళ్ళకు పెద్ద ముత్తయిదువు కడియములతో పాటు చెవులకు సినిమా స్టార్ లోలాకుల నెపువు తెచ్చుకొనుట జరుగుచున్నది మేడలోని అమ్మమ్మ నానమ్మతాటతోపాటు చేతికి గాజు గరల్ రిప్లువాతికూడ నెపువు పుచ్చుకొనుట జరుగుచున్నది అయినప్పుడు ఫలిత మేమికాఁగలదో మేము వేఱే చెప్పొనవలెనా

14 శబ్దలక్షణములు (Parsing)

నామవాచకము (Noun)

1 శ్రీకృష్ణరాయలు శత్రుపురమును దహించెను

2 ఝాన్సీరాణి ఆంగ్లేయులను వెఱపించెను

3 స్వర్గమునందు ఐరావతమను గజమున్నది

ఇందు గుఱుతింపఁబడిన పదము లే భాషా భాగములు? నామవాచకములు ఇవియన్నియును నొకేరీతిగానున్నావా?

లేవు కొన్ని మనుష్యులయు కొన్ని జంతువులయు కొన్ని స్థలమును యు కొన్ని వస్తువులయు నామములు కొన్ని యేకవచనములు కొన్ని బహువచనములు కొన్ని మహద్వాచకములు కొన్ని మహతీవాచకములు కొన్ని అమహద్వాచకములు కొన్ని ప్రథమావిభక్తిలో నున్నవి కొన్ని ద్వితీయావిభక్తిలో నున్నవి ఇట్లు లింగ వచన విభక్తులలో భేదము లున్నవి

నామవాచకమునకు శబ్దలక్షణము చెప్పవలె నన్నచో దాని లింగ వచన విభక్తులెట్టివో వివరింపవలెను అది వాక్యములో కర్తగా నున్నదియును, కర్మగా నున్నదియును వివరింపవలెను.

శ్రీకృష్ణరాయలు —
నామవాచకము
ఏకవచనము
మహాద్వాచకము
ప్రథమపురుష
ప్రథమావిభక్తి
దహించెను అను క్రియకుఁ గర్త
శత్రుపురములను —
నామవాచకము
బహువచనము
అమహాద్వాచకము
ప్రథమపురుష
ద్వితీయావిభక్తి
దహించెను అను క్రియకుఁ గర్మ
ఝాన్సీరాణి —
నామవాచకము
ఏకవచనము
మహతీవాచకము
ప్రథమపురుష
ప్రథమావిభక్తి
చెఱపించెను అను క్రియకు కర్త

అభ్యాసము

ఈ యంశలి నామవాచకము శబ్ద లక్షణమును దెలుపును.

పరీక్షిత్తును శృంగి శపించెను
2 మంత్రులు మంచిరి
3 రాజరక్షణమునకు ప్రయత్న మారంభమాయెను
4 కాశ్యపుడు మంత్రనిధి
5 ఆ మహాత్ముడు హస్తినాపురికి బయలుదేఱి వచ్చుచుండెను.
6 తక్షకు డు కాశ్యపుని గలసికొనెను.
7 కాలసర్పమై నృపుమును గాటువేసెను.
8 మాంత్రికుడు బూడిదను చెట్టుగాఁ జేసెను.
9 చిలుకతో కోకిలలతో నది తిరిగి జీవించెను
10 సరస్వతి యా పాఱుని ముఖమం దున్నది
11 తపశ్శాలికి సాధ్యము కానిదేమి ?
12 శుకునివలన విష్ణుకథలువినినృపతి ముక్తు డయ్యెను

15. శబ్దలక్షణము – సర్వనామములు

Pronouns

నేను పద్యమును వ్రాసితిని

దానిని వినుము.

ఈ గీతలచే గుర్తింపఁబడిన వే భాషాభాగములు ?

సర్వనామములు

నేను అను పదము నేమంచుము ?

కర్త ఆ పదము వ్రాయుట అను పనిని చేసినవెవరో చెప్పుచున్నది

అక్కడ రెండవ వాక్యములోని కర్తృపద మేది ?

ఆ పదము లోపించినది వినుము అను క్రియకు కర్త నీవు అని ప్రసిద్ధము

దానిని అనున దే భాషాభాగము ?

అదియును సర్వనామమే.

అది ఏ వచనము ? ఏ విభక్తి ?

అది అను పదముయొక్క– ద్వితీయావిభక్తి రూపవే దానిని అగును.

అది అను సర్వనామము ప్రథమ పురుష ఏకవచనము

నేను —

సర్వనామము
ఏకవచనము
ఉభయవాచకము
ఉత్తమ పురుషము
ప్రథమావిభక్తి
వ్రాసితిని అను క్రియకు కర్త

దానిని—

సర్వనామము
ఏకవచనము
అమహద్వాచకము
ప్రథమపురుషము
ద్వితీయా విభక్తి
వినుము అను క్రియకు కర్మ

ఇట్లే సర్వనామముల శబ్దలక్షణమును దెలుపవలెనన్న సర్వనామ పురుష లింగ వచన విభక్తులను దెల్పి వాక్యములో నది కర్తగా నున్నదో ? కర్మగా నున్నదో ? వివరింపవలెను.

ఈ క్రింది వాక్యములలోని సర్వనామముల శబ్దలక్షణములఁదెల్పుము

1 నేను నెఁడే హిందీభాష నేర్చుకొందును
2 అది రాజభాష యగును గదా ?
3 సీతో ననున్నఁగూడ రమ్మందువా ?
4 మీ నాయన నిన్ను రానిచ్చునా ?
5 ఆయన అటువంటివాఁడు కాడు
6 ఇతఁడు భావకవి
7 భావకవి కానివాఁ డెవఁడు ?
8 అందఱును భావములు వెల్లడింపలేరు
9 ఆమె కోయిలవలెఁ బాడఁ గలదు
10 మనము నెమిళ్ళవలెఁ గూయలేమా ?
11 అవి యాడునుగాని యింపుగాఁ బలుకునా ?
12 వానికూఁతలకుఁ ద్రాఁచులు పుట్టలలో దూరును.

16 వ్యాసరచనాంశములు - పరిచ్ఛేదము

ఈ క్రింది వ్యాసమునందలి విభాగమును బరిశీలింపుము

ఇంద్రధనుస్సు

మన మెల్లర మింద్ర ధనుస్సును చూచియున్నాము. ఇది యొక్కొక్క సమయమున నితర సమయములకన్న నెక్కువ పెద్దదిగఁ గానఁబడుచుండును. ఇంద్రధనుస్సు వర్షము రాఁబోవు కాలముననే కానిపించును మఱియు నది యెప్పుడును సూర్యుని కభిముఖముగనే యుదయించును

ఇంద్ర ధనుస్సు ప్రకృతి చిత్రములలో నొకటి దానిని జూడఁగనే మన మెంత తొందర పనిలోఁ బోవు చున్నను నొక్కింత నిలిచి తత్సౌందర్యము నాస్వాదింపక పోము. ఆ వింటి నంపు నా రంగుల సొంపు మన యెడం దల నానందరసమున నింపను ఇంద్రధనుస్సు స్వర్గ మర్త్యలోకములను సంధించునొక వింత వంతెన వోలె నగు పించును.

గాలిలోన జలకణములను భేదించి రవి కిరణములు చను సమయమున నింద్రధను స్సేర్పడుచున్నది. సూర్యుని తెల్లని కిరణము లీ ధనుస్సునఁగల వివిధ వర్ణములను దమ గర్భమున ధరించియే యుండును. వర్షకణముల నుండి ప్రయా ణము చేయునెడ భాస్కరాంశువులు తోడివానికంటె నొక్కొక్కఁ డెక్కువగ వంగి విభజింపఁబడును. అందువల ననే మన మిన్ని రంగులు ధనుస్సున జూడఁ గలుగు చున్నాము ధనువు తుది నెలుపలి రంగు కెంపువర్ణము, దాని తరువాత నారింజ పసుపు, ఆకుపచ్చ నీలము చిట్ట చివరిది అతినీలము Voet

ఇంద్రధనస్సు కొన నీకుఁ గన్పింపదు నీవు దాని కభిముఖముగ నెంత నడచినను సమీపింపనేరవు లోక బాంధవు డదృశ్యు డైన నదియు నదృశ్యమగును

పై వ్యాసము కొన్ని పరిచ్ఛేదములుగా భాగింపఁ బడినది

ఒక్కొక్క పరిచ్ఛేద మొక్కొక్క భావమును సంపూర్ణముగా వెల్లడించుచు రెండవ పరిచ్ఛేదమునకు ప్రాతిపదిక యగుచున్నది అన్ని పరిచ్ఛేదములు గలిసినచో వ్యాసమునందు దెలుపఁదగిన భావము సంపూర్ణత నొందుచున్నది పై యొక్కొక్క పరిచ్ఛేదము నే యే భావములను వెల్లడించుచున్నదో పరిశీలింపుము

1 వ పరిచ్ఛేదము — వస్తు నిర్వచనము

2 వ పరిచ్ఛేదము — వస్తు వర్ణనము

3 వ పరిచ్ఛేదము — వస్తు జన్మకథ

4 వ పరిచ్ఛేదము — ముఖ్యాంశము.

దీనినే ఇట్లు చెప్పవచ్చును (1) ఉపక్రమణిక (2) వర్ణనము (3) ధర్మము (4) ముగింపు.

ప్రతి పరిచ్ఛేదము సంపూర్ణముగ నొక్క భావము వెలువరింపవలెను. కావున పరిచ్ఛేదము నందలి వాక్యములకు భావైక్యము ముఖ్యము. ఈ యైక్యము లేని పరిచ్ఛేదము పరిచ్ఛేదము కానేరదు అది వట్టి విడివిడి వాక్యము లనఁ

బడును ఈ పరిచ్ఛేద విభాగము వ్యాకాంతమునుబట్టి చేయ వలెయుండును ఒక జంతువును గుఱించి వ్యాసము వ్రాయ వెంతవా యందలి పరిచ్ఛేదము లీ యీ యంశములను వివరించునట్లు నిర్మింపవలయును

(1) జంతువు నివసించు చోటు
(2) దాని వర్ణము
(3) ఆహారము
(4) ఉపయోగము

ఇట్లే యొక మహాపురుషుని గుఱించి వ్యాసము వ్రాయు నెడల—

(1) అతని జన్మ కాలాదులు
(2) విద్యాభ్యాసము
(3) అతడు చేసిన మహాకార్యములు
(4) ముగింపు

ఇట్లే యే విషయమును గుఱించి వ్రాయ దలచినను మున్నుం దందు గల యంశమును నిర్వచనము స్వరూపము, ప్రయోజనము ముగింపు నను నాలు గు భాగములుగా విభజించి సందర్భానుసారముగా జొప్పింపఁదగు నుదాహరణములకు ప్రత్యేక పరిచ్ఛేదముల నేర్పరుపవలె యుండును

ఈ దిగువ నీయ బడిన వ్యాసమును దగురీతిగాఁ బరిచ్ఛేదము సేయుము.

భారతదేశ తృతీయ స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున గవర్నరు జనరలు శ్రీ రాజగోపాలాచార్యులు దేశమువారికి సందేశము నిచ్చిరి మనము స్వాతంత్ర్యము పుచ్చుకొనినతరువాత మూడవ సంవత్సరము ప్రారంభింపఁబోవు చున్నారము ఈ సందర్భమున సోదరీ సోదరు లందఱిపక్షమునను నేను మొట్ట మొదట బాపూజీకి వందనము లర్పించుచున్నాను ఆయన యాత్మ మనలను సంరక్షించునుగాక రాష్ట్ర కేంద్రప్రభుత్వ ములు దేశసేవలో నిమగ్నము లయిన ఇతర సంస్థలును సాధ్య మైనంతవఱకు ననేకములయిన క్లిష్టసమస్యలు సాధించుటకు ప్రయత్నించుచున్నవి ప్రజానీక మంతయు నంగీకరించిన విధా నములూనమలులో బెట్టుటలోనే యనేకావరోధముల నెదు ర్కొనవలసి వచ్చుచున్నది. ప్రజానీకమునకు గల కష్ట సుఖము లన్నిటిని గుర్తించి మనఃపూర్వకముగా దోడ్పడఁ ప్రయత్నించినపుడే ఈ యవరోధము లన్నిటిని దొలగించుట సుకర మగును ఆహార విషయమునను ఎరువు విషయమునను నాకుఁ గలిగిన యాందోళన నిదివఱకే వెల్లడించితిని. ఆహారో త్పత్తి తక్షణము ప్రారంభింపఁదగు నత్యంత ముఖ్యమైన దేశీయ కార్యక్రమము "అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే అన్నేన జాతాని జీవన్తి అన్నం ననింద్యాత్ తద్వ్రతమ్. నకంచన వసతౌ ప్రత్యాచక్షీత తద్వ్రతమ్" ఇవి మనప్రాచీనవేదములందలి వాక్య

ములు వీనికిది యర్థము "ఈ ప్రపంచములోని ప్రాణులన్నియు నన్నమునలననే జనించుచున్నవి అన్నమువలననే జవించు చున్నవి మరణాంతర మీ ప్రాణులన్నియు నితర ప్రాణుల కాహార మగుచున్నవి అన్నము సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపమే. మనము అన్నమును నిందింపరాదు అన్నము భారవేయఁగూడదు మనము పుష్కలముగా నాహారోత్పా దనము చేయవలెను. ఆకలిగొని వచ్చినవా రెవ్వరిని పొమ్మన గూడదు" ఇది మన కత్యంత ప్రాచీనమైన విజ్ఞానము ఈ విజ్ఞానము నేటికి నమూల్యమైనది

ప్ర శ్న లు

1 వ్యాసమున బరిచ్ఛేద నిర్ణయములన ప్రయోజన మేమి?

2 పరిచ్ఛేద మెట్లు నిర్ణయింపబడెను ?

3 భౌతైక్య మన నేమి ?

4 పరిచ్ఛేదములకు బరస్పర సంబంధ మెట్లుండును ?

17 వ్యాసము

వ్యాసము నెట్లుపక్రమింప వలెను ?

వ్యాసమునందలి యంశమును బట్టి యది మూడు విధములుగా విభజింపఁబడును. (1) కథాంశము 2) వస్తు వర్ణనము (3) గుణ వివరణము.

కథాంశమన నెట్టిది ?

ఒక ప్రసిద్ధమైన యితివృత్తమును గుఱించి రచింపఁ బడినది కథాంశము. దీనికిఁ గథయే ప్రధానము

దీనికిఁ గథా ప్రధాన మని కూడ బేరు

వస్తు వర్ణన మనగా నేమి ?

ఒకనొక జంతువును గూర్చి కాని యొకపల్లెను లేక పట్టణమును లేక దేశమును గుఱించికాని, నదీ పర్వత సముద్రాలను గుఱించి కాని వర్ణన ప్రధానముగాఁ గలది వస్తు వర్ణన మనఁబడును.

గుణ వివరణ వ్యాసమన నేమి ?

సత్యము దయ మున్నగు గుణములను గూర్చికాని యొక మతము ధర్మము మున్నగు వానిని గుఱించి కాని స్వతంత్ర భావములను వెలువరించునది గుణవ్యాస మనిపేరు

గుణవివరణ వ్యాసమునకే స్వతంత్రభావ వ్యక్తీకరణ సామర్థ్యమున్నదా? ఎందువలన?

ఒక చరిత్రయో యొక వస్తువర్ణనమో ప్రధాన మగు వ్యాసమున జరిగిన ది జరిగిన్నట్లును నున్న ది యున్నట్లును రచింపవలసి యుండును దానికిఁ దద్విషయమును గూర్చి దెలిసినది విరచించుటే యావశ్యకము గుణవర్ణన వ్యాస మున నందలి ప్రయోజనములను స్వబుద్ధ్యనుసారముగా దర్కించి మంచిచెడ్డలు రచయిత తన యభిప్రాయమును బట్టి నిర్ణయింపవలసి యుండును

ఇట్లు తాను రచింపదలఁచిన వ్యాసము పై విభాగము లలో దేనికి దెందునో గ్రహించి తదుపరి రచన ప్రారంభింప వలసి యుండును.

కథనవ్యాస మైనచో కథాస్థలము నిర్దేశించి దాని నభివర్ణించు టొకపద్ధతి తరువాత దశాంకల పరిస్థితులు రెండవభాగము. కథానాయకుని వంశాభివర్ణనము మూఁడవది.

వస్తువర్ణన ప్రధాన వ్యాసమున వస్తువు నిర్దేశించి నిర్వచనము ముందు రచింపవలెను

గుణప్రధాన వ్యాసమును శీర్షికను గూర్చి వివరణ ముతో ప్రారంభింపవలెను.

వ్యాసారంభమునకే యుపక్రమ మనిపేరు

ఇదియే యెంతో తెలివితేటలతోఁ జేయఁబడి యున్నది దీనినే కృత్యాది యందురు

కృత్యాది కడు గడు శ్రమాస్పదము కనుకనే కృత్యాద్యవస్థ యను పదము కష్టదశకుఁ బర్యాయముగా నుపయోగింపఁబడు చున్నది

కొందఱొక లోకోక్తితో వ్యాసరచన కుపక్రమింతురు. ఇది యొక్కొక్కడుగా గుణవ్యాసముల్ల కుపకరించును. వస్తు వర్ణన వ్యాసములకు వస్తునిర్దేశము ప్రధానము కథన వ్యాసమును గథానాయకుని యుత్తమగుణము లభివర్ణించుటతోఁ బ్రారంభించుట కలదు రామాయణ ప్రారంభమున వాల్మీకి రాముని గుణగణాదులను గుతించి ప్రసంగించెను కుమారసంభవమును గాళిదాసుడు హిమాలయ వర్ణనముతో నుపక్రమించెను ఇదే కథాస్థలము.

మేఘసందేశమునఁ గథానాయకునిఁ బ్రవేశపెట్టుటతో కావ్యము ప్రారంభింప బడెను.

కథనవ్యాసములకు గమనింపఁ దగిన యంశ మొకటి కలదు.

అనఁగా నన గా నొకరాజు ఆ రాజున కేడ్గురు కొడుకులు ఇట్లుపక్రమింప బడిన కథలు మన మెఱుంగుదుము.

ఇట్లు వ్యాసాంశమును బట్టి లోకోక్తితోడనో వస్తు నిర్దేశముతోడనో కథానాయక వర్ణనముతోడనో వ్యాసోప క్రమణము చేయవలెను

ప్రశ్నలు

1. వ్యాసము లెన్ని రకములు ?
2. ఉపక్రమము అనగ నేమి ?
3. ఉపక్రమములు ఎన్ని విధములుగ నుండును ?

72239